www.andhrajyothy.com


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

20

జగిత్యాల

ఆదివారం | 27-8-2017



అన్నీ సమస్యలే..

- సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న నక్కలగుట్ట కాలనీ వాసులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



జనవాసాల మధ్య పారుతున్న మురుగు

నక్కల గుట్ట ఇందిరమ్మ కాలనీ

రోడ్లు లేవు, మంచినీరు రాదు, ఎక్కడా డ్రైనేజీలు కనిపించవు. పేరుకే కాలనీ.. అన్నీ అసౌకర్యాలే.. కోరుట్ల పట్టణంలోని నక్కలగుట్ట ఇందిరమ్మ కాలనీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఇక్కడ సుమారు 300 ఇళ్లు ఉండగా 1200జనాభా ఉంది. రోడ్లపైనే మురికి నీరు ప్రవహిస్తుండటంతో దోమల బెడద తప్పడం లేదు. కాలనీలో సుమారు 50 మంది బడీడు పిల్లలు ఉన్నారు. ఇక్కడ పాఠశాల లేక పోవడంతో కొందరు చదువుకు దూరమవుతున్నారు.

9

- కోరుట్ల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

న్యాయం కోసం

కోర్టుకు వెళ్తే తప్పా?

- రాజ్యాంగంలో న్యాయ వ్యవస్థ ఒక భాగం
- ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ మరో పేరే 'కాళేశ్వరం'
- రీ డిజైనింగ్ వల్ల ఆర్థిక వ్యవస్థపై భారం
- పర్యావరణంపై అభిప్రాయ సేకరణను ప్రాజెక్ట్‌ల ఆమోదంగా చిత్రీకరిస్తున్నారు
- ఎవరి ప్రయోజనం కోసం కాంట్రాక్టర్ రూ.3 లక్షలు ఇస్తున్నాడు
- సీఎల్పీ ఉప నేత టి.జీవన్‌రెడ్డి

9





తెరపైకి వైద్య కళాశాల..

- జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలంటూ పెరుగుతున్న డిమాండ్
- అఖిలపక్షం ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు
- అన్ని గ్రామ పంచాయతీల్లో వైద్య కళాశాల కోసం తీర్మానాలకు ఏర్పాట్లు
- సెప్టెంబర్‌లో 10 వేల మందితో జగిత్యాలలో విజ్ఞాపన ర్యాలీకి ఏర్పాట్లు

జిల్లాలో కొత్త అంశం తెరపైకి వచ్చింది. జగిత్యాలలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. ఈ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు, మేధావులు, వైద్య కళాశాల ఏర్పాటుకు మద్దతు తెలుపుతున్నారు. జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అన్ని పార్టీల ముఖ్యులతో కలిసి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసుకున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల 9

అర్హులందరికీ బతుకమ్మ చీరలు అందాలి

- సీఎస్ ఎస్పీ సింగ్

20

జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం



- పొంగిన వరద నీరు...
- నీట మునిగిన పంట పొలాలు
- కోరుట్లలో అత్యధికంగా 14.6 సెం.మీ. వర్షపాతం

3

ఇబ్రహీంపట్నం మండలంలో నిలిచిపోయిన రాకపోకలు



కోరుట్లలో జలమయమైన కాలనీ

జై.. జై.. గణేశా..!

- ఘనంగా వినాయక చవితి వేడుకలు
- కొలువుదీరిన గణనాథులు
- జిల్లాలో నవరాత్రోత్సవ శోభ
- భక్తి శ్రద్ధలతో పూజలు

లోపలి పేజీల్లో...



మెట్‌పల్లిలో పూజలందుకుంటున్న కాశీభాగ్ హనుమాన్ వినాయకుడు

అక్షర దివిటీలు.. అలిశెట్టి కవితలు

● సాహితీవేత్త డాక్టర్ కలువకుంట రామకృష్ణ




నాకు నచ్చిన పుస్తకం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: రెండు దశాబ్దాలకు పైగా సాహిత్య సృజన, బోధనలతో నిరంతర ప్రయాణం చేస్తున్న సాహితీ యాత్రికుడు డాక్టర్ కలువకుంట రామకృష్ణ జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజికళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. డిగ్రీలో ఉండగా సరస్వతీ శతకం రాసిన ఆయన సాహిత్య సాహిత్యం, అక్షర దీపాలు, ప్రేయనా చిరునామా, ఆలోక న, కలువకుంట నానీలు, హరితయా త్ర వంటి పుస్తకాలు రాశారు. రాష్ట్రపతి చేతుల మీదుగా సామాజిక సేవా పురస్కారం పొందిన ఆ యన తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉన్నా రు. ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకాల రచయితగా, సాహితీవేత్త గా, సమీక్షకుడిగా, విమర్శకుడిగా ఉన్న రామకృష్ణ అలిశెట్టి ప్రభాకర్ కవిత్వంతో పాటు అలిశెట్టి ఏడు కవితా ఖండికల సంపుటి తనకు నచ్చిందంటూ అభిప్రాయాలు ఇలా పంచుకున్నారు.

అలిశెట్టి ప్రభాకర్ జనవరి 12, 1954న జన్మించి అదే తేదీన 1993న మృతి చెందారు. ఆయన రచించిన ఎర్ర పావురాలు, మంటల జెండాలు, చురకలు, రక్తరేఖ, ఎన్నికల ఎండమావి, సంక్షోభ గీతం, సిటీ లైఫ్ వంటి కవిత్వ సంకలనాలను కలిపి ఇటీవల అలిశెట్టి ప్రభాకర్ కవిత పేరుతో పుస్తకాన్ని ప్రచురించారు. సమస్త ప్రజల సమస్యలనే కవితా వస్తువులుగా తీసుకొని సంఘర్షణాత్మక సమకాలీనసమాజాన్ని చిత్రిక పట్టిన పుస్తకమిది. పాలరాతిబొమ్మైనా/పార్లమెంట్ భవనమైనా, వాడు చుడితేనే శ్రీకారం/వాడు కడితేనే ఆకారం అంటూ శ్రమ జీవుల ఔన్నత్యాన్ని ప్రశంసించాడు. పాఠ్యాంశంగా ఈ కవిత రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు చదువుకున్నారు. సామ్రాజ్యవాదాన్ని నిరసిస్తూ ఏ దేశం శిరసు మీద/మోపిన/పాదాలైనా/హోదాలైనా సామ్రాజ్యవాదాలేనని సూటిగా కవిత్వ ప్రయోజనాన్ని తెలిపారు. గుండె నిండా బాధ/ కళ్లనిండా నీళ్లున్నప్పుడు/మాట పెగలదు అంటూ ఒక ఉద్వేగ భరిత సన్నివేశంలోకి తీసుకెళ్లాడు. ప్రభాకర్ రాసిన వేశ్య కవిత ప్రపంచ కవిత్వంలోనే ఒక విశిష్ట స్థానం పొందింది. తను శవమై/ఒకరికి వశమై/ తనువు పుండై/ ఒకరికి పండై/ఎప్పుడూ ఎడ్డైరా ఎందరికో ఒయాసిస్సై అంటూ శవం - వశం, పండు - పుండు వంటి చిన్న పదాల మార్పుతో నిప్పుకణికల్ని విసిరాడు. అసామాన్యంగా ప్రశ్నించే తత్వాన్ని ఈనాటి యువ కవులు అలిశెట్టి అక్షరం స్ఫూర్తిగా మలచుకోవాలి. బాధలే ముడి సరుకుగా కవిత్వం చిన్న అక్షరాల్లో తుపాకీ తూటాల్లా పేల్చిన అక్షర శతఘ్ని అలిశెట్టి. న్యాయాన్ని ఏకీలు కాకీలు/ విరగ్గొట్టు గల వాడే వకీలు అంటాడు. అలిశెట్టి సిటీలైఫ్ ఆంధ్రజ్యోతిలో వరుసగా ప్రచురితమైన మినీ కవితల సమాహారం. మరణం నా చివరి చరణం కాదు అంటూ మరణించే దాకా కవిత్వాన్ని ధారలుగా కుమ్మరించి హఠాత్తుగా వెళ్లిపోయిన అలిశెట్టి కవిత్వం అజరామరం. మానవీయ విలువలకు చైతన్యానికి, సగటు జీవి ఎండిన డొక్కలను కవిత్వీకరించి మార్పు కోసం పరితపించిన ప్రభాకర్ కవిత్వాన్ని ప్రతి ఒక్కరూ తప్పక చదవాలి.



అలిశెట్టి ప్రభాకర్ కవితా సంపుటి



ముక్కుకు అందం ముక్కెర







ఆదివారం ప్రత్యేకం

హుజూరాబాద్ టౌన్: ఈతరం అమ్మాయి లు లిపిస్టిక్, నెయిల్ పాలిష్, మేకప్‌లతోపాటు ఇంకా తమ అందానికి మెరుగులు దిద్దుకోవడానికి ముక్కు పుడకలను ధరిస్తున్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల వారే ఎక్కువగా పెట్టుకునే ఈ సంస్కృతి ఇప్పుడు పట్టణాలలో కూడా అధికమవుతుంది. ఒకప్పుడు ముక్కు పుడక పెట్టుకోవడానికి నామోషీగా ఫీలయ్యే అమ్మాయిలు ఈ రోజు రకరకాల డిజైన్లవి ధరిస్తున్నా రు. అమ్మమ్మలు, నానమ్మలు ముక్కుపుడక పెట్టుకొని కనబడే వారు. దశాబ్దం క్రితం వరకు ముక్కుపుల్లలు అంటే ముక్కెర పెళ్లిళ్ల సందర్భంగా ధరించేవారు. ఇప్పుడు ముక్కు పుల్ల పెట్టుకోవడం అందులో రకరకాల డిజైన్లతో ధరించడం ఫ్యాషనైంది. చిన్నప్పుడు ముక్కు కుట్టించుకోవడానికి ఇష్టపడని అమ్మాయి లు ఇప్పుడు కుట్టించుకుంటున్నారు. కళాశాలలకు వెళ్లే యువతులతో పాటు మధ్య వయస్కులు కూడా ముక్కు పుల్లలు ధరి స్తున్నారు. మహిళల ఆసక్తి మేరకు వ్యాపారులు కూడా రకరకాల డిజైన్లతో కూడిన మక్కు పుడకలను అందుబాటులో ఉంచుతున్నారు. ఒకరాయిలేదా ఎక్కువ సంఖ్య రాళ్లతో పొదగబడిన ముత్యాలు, ఎనామిల్ రంగులతో గల రాళ్లు పొదిగిన ముక్కు పుల్లలు, పువ్వులు, ఆకులు, గుండ్రంగా ఉండే డిజైన్లతో పాటు రకరకాల డిజైన్లలోఅందుబాటులోఉన్నాయి.ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారుకొనుగోలు చేయడానికిసిల్వర్,గోల్డ్, ప్లాటినం, డైమండ్‌లలో కూడా లభిస్తున్నాయి. పెళ్లిళ్లలోవధువుతో పాటు ఇతర యువతు లు,మహిళ లుదరిస్తున్నారు.ఏదేమైనా'ఓల్డ్ఈజ్‌గోల్డ్' అన్నట్లు నాటి ఫ్యాషనే నేడు యూత్ ఇష్టపడుతున్నారు.



ఫ్యాషన్‌గా ఉంటుందని...


● అనూష, డిగ్రీ విద్యార్థిని



ఫ్యాషన్‌గా ఉంటుందని పదో తరగతి నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. గతంలో ఇష్టపడకపోయిన ఇప్పుడు అదే ఫ్యాషన్‌గా మారింది. సినిమాల్లో, టీవీ సీరియల్స్‌లో కూడా ఎక్కువ శాతం మహిళలుముక్కు పుడక ధరిస్తున్నారు.

ముక్కు పుడక ధరించడం ఇష్టం

● సమ్రీన్, డిగ్రీ విద్యార్థిని



8వ తరగతి నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. ముక్కు పుడక ముక్కుకు లేకపోవడంతో బోసిపోయినట్లు ఉంటుంది. తోటి స్నేహితులు ముక్కు పుల్ల ధరిస్తున్నారు. వారిలాగే ధరించాలని నాకు కూడా ఉంది.

సంప్రదాయ బద్ధంగా ముక్కు పుడక ధరిస్తున్నాను

● సింధుజ, డిగ్రీ విద్యార్థిని



తల్లిదండ్రులు చిన్నప్పుడు ముక్కుకు రంధ్రాలు చేయించారు. నాకు ఊహా తెలిసినప్పట్నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. చిన్నప్పుడు మామూలుగా ఉన్న ముక్కు పుడక ఇప్పుడు ఫ్యాషన్ అయ్యింది. దీన్ని ధరించడమంటే చాలా హ్యాపీ.

వేములవాడ ఆలయ సమాచారం

నేడు, రేపు లఘుదర్శనం

వేములవాడ : వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆది, సోమవారాలలో లఘుదర్శనం అమలు చేయనున్నారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు గర్భాలయంలోకి ప్రవేశం నిలిపివేసి లఘుదర్శనం అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో 27వ తేదీ ఆదివారం నాడు నిర్వహించనున్న పూజల వివరాలు..

ఉ.3-45 మంగళవాయిద్యాలు
ఉ.4-00 సుప్రభాతం
ఉ.5-00 ప్రాతఃకాల పూజ
ఉ.6-00 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
ఉ.11-45 శ్రీస్వామివారికి మహానివేదన (దర్శనం లేదు)
మ.12-30 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
సా.6-00 ప్రదోశపూజ (లఘు దర్శనం)
సా.7-00 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
రా.9-00 శ్రీస్వామివారి నిశిపూజ (లఘుదర్శనం)
రా.10-00 శ్రీస్వామివారి పవళింపు సేవ (దర్శనం లేదు)

పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు

● దారం శ్రీనివాస్‌రెడ్డి, ఆడిట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు

సుభాష్‌నగర్: 1-9-2004 నుంచి ఉద్యోగాలు పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం లేదు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు. సుప్రీంకోర్టు పెన్షన్ ఉద్యోగుల హక్కు అని ఏనాడో తీర్పు నిచ్చింది. 1-9-2004కు ముందు ఉద్యోగాలు పొందిన వారి పెన్షన్, గ్రాడ్యూటీ ప్రభుత్వం నిర్ణయిస్తుంది. తర్వాత ఉద్యోగం పొందిన వారి పెన్షన్ షేర్ మార్కెట్‌పై ఆధారపడి ఉంటుంది. సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల పే డీఏ నుంచి 10 శాతం నగదుతో పాటు పది శా తం నగదు కలిపి వివిధ సంస్థల్లో మదుపు చేస్తోంది. ఈ విధానంపై ప్రభుత్వం ఎలాంటి భరోసా ఇవ్వ డం లేదు. ఈ ఉద్యోగులకు ప్రాన్ (పర్మినెంట్ రిటైర్డ్‌మెంట్ అకౌంట్ నంబర్) ను ప్రభుత్వం కేటాయించంది. ఈ ఖాతాలో 20 శాతం జమ అవుతుంది. దీ నికి సంబంధించిన స్టేట్‌మెంట్ ఉద్యోగికి అందుతుంది. ఉదాహరణకు సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగి విధుల్లోకి చేరిన 5 సంవత్సరాల తర్వాత నుంచి ప్రాన్‌కార్డును జారీ చేశారు. 5 సంవత్సరాలకు సంబంధించిన డబ్బుఎంత జ మయిందనేది ఇంత వరకు ప్రభుత్వం స్పష్టం చేయడం లేదు.ఇలాంటి భద్రత, భరోసా లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.



ఉద్యోగి వాయిస్

శ్రీకాంత్ మృతికి కారకులపై చర్యలు చేపట్టాలి



శ్రీకాంత్ కుటుంబీకులను పరామర్శిస్తున్న ఇంజనీర్ ఇన్ చీఫ్ సత్యనారాయణరెడ్డి

వెల్గటూర్: మండలంలోని ఎండపెల్లి గ్రామానికి చెందిన యువ ఇంజనీర్ దేవి శ్రీకాంత్ మృతికి కారణమైన నిర్మల్ ఈఈ రఘువీరారెడ్డిని వెంటనే విధుల నుంచి బహిష్కరించి విచారణ చేపట్టాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ తాల్క అంజయ్య, అసోసియేషన్ జేఏసీ కో చైర్మెన్ భూమన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఎండపెల్లిలో శ్రీకాంత్ కుటుంబీకులను అసోసియేషన్ సభ్యులు పరామర్శించారు. కుల వివక్షతో కింది స్థాయి ఉద్యోగులను ఉన్నత స్థాయి అధికారులు దూషించడం, వేధింపులకు గురి చేయడం ఏ ఉద్యోగికి రాకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాలచందర్, ఉపాధ్యక్షుడు మంగూలాల్, జగిత్యాల అధ్యక్షుడు శంకరయ్య, డీఈలు లచ్చయ్య, జితేంధర్, ముద్దం ప్రకాష్, చలపతి, దీపక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ కుటుంబానికి వివిధ సంఘాల నాయకుల పరామర్శల వెల్లువ కొనసాగుతోంది. శనివారం చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఎంపీపీ శ్రీనివాస్ రావు, ఇంజనీర్ ఇన్ చీఫ్ సత్యనారాయణరెడ్డి, కుల వివక్ష పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కురిసెంగ వేణు, నల్ల సత్యం, రహీం, ఎండబెట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పలు చోట్ల భారీ వర్షం

కోరుట్ల: కోరుట్ల పట్టణంలో శుక్రవారం రాత్రి భారీవర్షం కురిసింది. కొన్ని గంటల పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో పట్టణంలోని ప్రధాన వీధులతో పాటు లోతట్టు ప్రాంతాలు, రహదారులు పూర్తిగా జలమయమయ్యాయి. జాతీయ రహదారిపై వర్షపు నీరుతో పాటు మురుగునీరు పొంగి పొర్లింది. అంతర్గత రహదారుల్లో వర్షపు నీరు నిలిచి చెరువులను తలపించాయి. పలు ప్రాంతాలు బురదమయంగా మారాయి. ఎడతెరిపి లేకుండా వర్షం కురువడంతో పట్టణ ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. సామాన్య జనజీవనానికి కొంతమేర ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రధానంగా పట్టణంలోని ముత్యాలవాడ, బిలాల్‌పుర, రతాలపంపు, తిలక్ రోడ్డు, హాజీపుర, బెండపల్లి, గడిబురుజు, బస్టాండు ఏరియా, లయన్స్‌క్లబ్ వాటర్‌ప్లాంట్ వెనుకాల తదితర ప్రాంతాల్లో మోకాళ్ల మట్టుకు వర్షపు నీరు నిలవడంతో జనం ఇబ్బందులు పడ్డారు. రహదారులపైనే మురుగునీరు పొంగి పొర్లింది. శివారు కాలనీల్లో ప్రజలు వర్షంతో ఇక్కట్లు ఎదుర్కొన్నారు. మద్దుల చెరువులో నీరు చేరడంతో జలకళ సంతరించుకుంది. పట్టణంలో 14.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లుఅధికారులు ప్రకటించారు.



కోరుట్లలో చెరువును తలపిస్తున్న పొలాలు



నీరు చేరిన కోరుట్ల మద్దెల చెరువు

కోరుట్ల మండలంలో...

కోరుట్ల రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో ఆయా పల్లెల్లోని ప్రజలు కొంత మేర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ప్రధానంగా మండలంలోని ఎకీన్‌పూర్, అయిలాపూర్, ధర్మారంలో భారీగా వర్షం కురవగా ఆయా గ్రామాల్లో మోస్తారుగా వర్షం కురిసింది.

ఇబ్రహీంపట్నం మండలంలో...

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ప్రధానంగా మండలంలోని గోదూర్, తిమ్మాపూర్, యామాపూర్, పకీర్‌కొండాపూర్, వేములకుర్తి, ఎర్ధండి గ్రామాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మండలంలోని అన్ని గ్రామా ల్లో కలిసి 8 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఆయా గ్రామాల్లో సుమారు 50 ఎకరాల్లో పంట నీటి మునగడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

ఆదర్శ పాఠశాలలో ఫ్రెషర్స్ డే

పెగడపల్లి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని ఇంటర్ విద్యార్థులు శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా జరుపుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు స్వాగతం పలుకుతూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుంకరి రవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

వృద్ధురాలి ఆత్మహత్య

వెల్గటూర్: మండలంలోని రాజారాంపెల్లి గ్రామానికి చెందిన భూపతి కొమురమ్మ (90) అనే వృద్ధురాలు శుక్రవారం వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం కొమురమ్మ గత ఆరు నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. శుక్రవారం కడుపు నొప్పి భరించలేక శివారులోని వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుమారుడు భూపతి కిష్టయ్యఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బావిలో పడి బాలుడి మృతి

వెల్గటూర్: మండలంలోని అంబారిపేట గ్రామంలో క్రేన్ తగిలి ఓ బాలుడు బావిలో పడిన సంఘటన కలకలం రేపింది. ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం పాక రవీందర్ తన వ్యవసాయ బావిలో క్రేన్ సహాయంతో పూడిక తీయిస్తున్నాడు. ఈ క్రమంలో అతని కొడుకు పాక తరుణ్ (15)కు క్రేన్ తగలడంతో బావిలో పడ్డాడు. గాయాలైన తరుణ్‌ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై పేర్కొన్నాడు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

బుగ్గారం : బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలో శనివారం ఓ వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. సీఐ శ్రీనివాస్, గ్రామస్థుల సమాచారం మేరకు వెల్గొండ గ్రామానికి చెందిన జెల్ల లస్మమ్మ(80), ఆమె మనువరాలు రమ్యతో కలిసి ఒక ఇంట్లో అద్దెకు ఉంటోంది. శనివారం ఉదయం 4గంటలకు లస్మమ్మ నిద్రిస్తున్న మంచానికి మంటలు అంటుకున్నాయి. మంటలు భరించలేక వృద్ధురాలు బయటకు వచ్చింది. వెంటనే రమ్య 108కి ఫోన్ చేసింది. అదే సమయంలో చేపల వేటకు వెళ్తున్న గ్రామానికి చెందిన పోచయ్య, రాజేష్ అనే వ్యక్తులు లస్మమ్మను 108 వాహనంలో జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లస్మమ్మ మృతి చెందింది. ఈ ప్రమాదం షాట్‌సర్క్యూట్ వల్ల జరిగిందా? మరే ఇతర కారణం ఉందా.. అనే కోణంలో పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ ఏఈ రవికుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి షాట్ సర్క్యూట్ కాదని తెలిపారు. అనంతరం సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ శ్రీనివాస్ కిరోసిన్ వాసన గుర్తించి దాంతోనే ప్రమాదం జరిగినట్లు తెలిపారు. దీనిపై పలువురు అనుమానం వ్యక్తం చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

పేదలకు అండగా ప్రభుత్వం

పెగడపల్లి: పేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శనివారం రాములపల్లిలో బాధినేని శ్రీనివాస్‌కు మంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 60వేల చెక్కును ఆయన అందజేశారు. కార్యక్రమంలో నంచర్ల విండో చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు స్వామి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

కొడిమ్యాలలో..

హిమ్మతురావుపేటకు చెందిన టీఆర్ఎస్ కార్యర్త ఆరె శ్రీనివాస్ ప్రమాదవశాత్తు మృతి చెందగా పార్టీ ప్రమాద బీమా రెండు లక్షల రూపాయల చెక్‌ను, కొడిమ్యాల గ్రామస్థుడైన చిలువేరి గంగనర్సయ్యకు 20వేల చెక్, శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే శోభ అందించారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు


కొడిమ్యాలలో ప్రతిష్ఠించిన వినాయకుడు


మట్టి గణపతులు పంపిణీ చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలో వినాయక చవితి పండుగ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వీధుల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసి అందంగా అలంకరించారు. చింతామణి చెరువు వద్ద బ్లూస్ యూత్, వెంగ్స్, లగన్స్ యూత్ ఆధ్వర్యంలోని అతి పెద్ద వినాయక విగ్రహాలు ఆకర్షణగా నిలిచాయి. కాశెట్టివాడ, దమ్ మరె దమ్, రూలర్స్, యంగ్ స్టార్, వందే మాతరం, ర్యాండిస్, అంబేద్కర్ యూత్ వినాయక విగ్రహాలు నెలకల్పారు. మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధర్మపురిలో సుమారు 55, మండలంలో అన్ని గ్రామాల్లో 201 వినాయక విగ్రహాలను నెలకొల్పారు. సీఐ శ్రీనివాస్ నేతృత్వంలో రామక్రిష్ణ, పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం దేవస్థానం ఆధ్వర్యంలో చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి 300 మట్టి గణపతులు శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. కార్య క్రమంలో వేద పండితులు రమేష్‌శర్మ, ప్రధాన అర్చ కులు రఘునాథాచార్యులు, ధర్మకర్తలు సునీల్‌కుమార్, వేంకటేశ్వర్‌రావు, భగవంతరావు పాల్గొన్నారు.

కొడిమ్యాలలో..

మండలం వ్యాప్తంగా శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన కూడళ్ళ వద్ద యువజన, కుల సంఘాల ఆధ్వర్యంలో వినాయకులను ఏర్పాటు చేసి పూజలు చేసారు. పూడూర్ వివేకానంద ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కార్తీక్‌చంద్ర 150 మట్టి విగ్రహాలను కొడిమ్యాల, పూడూర్ గ్రామాల్లో భక్తులకు పంపణీ చే సారు. కొడిమ్యాలలో సార్గమ్మ వీధిలోని మట్టి విగ్రహం, కోనాపూర్ రోడ్‌లో ఏర్పాటు చేసిన వినాయకులు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమాల్లో నిర్వాహకులు, భక్తు లు పాల్గొన్నారు.

వెల్గటూర్‌లో..

మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి వేడుకలు శుక్రవారం వైభవంగానిర్వహించారు. శుక్రవారం ఎంపీపీ శ్రీనివాస్‌రావు కొండాపూర్, రాజా రాంపల్లె గ్రామాలలో వినాయకలను దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గాజుల సతీష్, మూగల సత్యం, రాజు, ఏఎంసీ చైర్మెన్ ముల్కాల గంగారాం, నాయకులు పత్తిపాక వెంకటేష్, కొప్పుల సురేష్, సత్యం, మురళి, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

పెగడపల్లిలో ..

మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో శుక్రవారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. జగిత్యాల పోలీస్ కళాబృంధం ఆ. ద్వర్యంలో పెగడపల్లి, బతికపల్లి, లింగాపూర్, ఆరవెల్లి తదితర గ్రామాల్లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు కముటం మల్లయ్య, గడ్డం రమేష్ పాల్గొన్నారు.

మల్యాలలో..

వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. మండలంలో ఉత్సవాల బందోబస్తుకు శిక్షణ కానిస్టేబుళ్లను వినియోగిస్తున్నట్లు ఎస్సై నీలం రవి తెలిపారు. అంగడిబజార్‌లో దూలం రామాంజనేయులు, వీరబత్తిని విష్ణులు 200 మట్టి గణపతులను పంపిణీ చేశారు. మల్యాలలో ఓం శ్రీయూత్, కురుమవాడలో ధర్మకోల్‌తో, మట్టితో చేసిన డోలు వాయిద్య గణపతిని ధర్మకోల్‌తో, మట్టితో చేసిన డోలు వాయిద్యకారు గణపతి, సైనిక్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో సైనికుల ఫెరేడ్ గణపతిని ధర్మకోల్‌తో, వాణివిద్యాలయం సమీపంలో హోలీ ఆడే గణనాథులు, త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో హరితహారం మట్టి గణపతులు ఆకట్టుకున్నాయి.

గొల్లపల్లిలో..

మండలంలో వినాయక చవితి వేడుకలను ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను ప్రత్యేకించిన వాహనాల్లో ఊరేగింపు నిర్వహించి గణపతి మండపాలకు తరలించారు. అనంతరం మండపాల్లో వినాయకుడి విగ్రహాలను భక్తిప్రపత్తులతో ప్రతిష్ఠించారు. చెందోళి, రాపల్లె, గొల్లపల్లి గ్రామాల్లో దొనకొండ సత్యం, గుగ్గిళ్ల రఘు తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలు చూపరులను విశేషంగా అలరించాయి. చెందోళిలో జరిగిన వినాయక చవితి ఊరేగింపు వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణపతి మండపాల వద్ద రాత్రి పూట భక్తులు భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉపేంధ్ర చారి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఆయా కార్యక్రమాల్లో యువతరం యూత్ అధ్యక్షుడు రాజు రవి, జంగిలి తిరుపతి, అట్టేపల్లి సాగర్, రాజు సంజీవ్, తిరుపతి, శ్యామ్, సంతోష్, రాకేష్, మహేష్, శ్రీకాంత్ తదిరులు పాల్గొన్నారు.


పెగడపల్లిలో మట్టి వినాయకుల పంపిణీ


మల్యాలలో హరితహార గణపతి


గొల్లపల్లి మండలం చెందోళిలో వినాయకుడు

మేకల దొంగతనం

గొల్లపల్లి: మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో బండారి లక్ష్మన్‌కు చెందిన ఆరు మేకలను ఎవరో గుర్తు తెలియని దుండగులు శుక్రవారం తెల్లవారు జామున ఎత్తుకెళ్లారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు తన ఇంటి సమీపంలో ఉండే ఖాళీ స్థలంలో మేకలను కట్టేసి నిద్రిస్తున్న క్రమంలో రాత్రి వేళల్లో అపహరించుకుపోయారని పేర్కొన్నాడు. దీంతో సుమారు 36వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

ఓబీసీల వర్గీకరణ హర్షణీయం

కొడిమ్యాల: ఓబీసీలకు ప్రయోజనం కలిపిస్తు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని జిల్లా బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్ అన్నారు. శనివారం ఆయన కొడిమ్యాలో బీజేపీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.

బ్యాంక్ సేవలు సద్వినియోగపరుచుకోవాలి

● చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్: విజయ బ్యాంక్ సేలను పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొత్తపేటలో విజయ బ్యాంక్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సేవలు అందించాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. బ్యాంక్ ఏజీఎం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ నెల 28న దేశ వ్యాప్తంగా 150 బ్యాంక్‌లు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో 15 ప్రారంభించనున్నారని ధర్మపురి నియోజకవర్గంలో కొత్తపేలో బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొదట కర్ణాటకలో ప్రార్భమైన విజయ బ్యాంక్ సేవలు దేశమంతటా విస్తరిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ రావు, సర్పంచ్ బొమ్మరవేణి రాజేశం, ఎంపీటీసీ కోడి గంగయ్య, సీనియర్ మేనేజర్ రామకృష్ణ, మేనేజర్లు నవీన్, అనిల్, క్యాషియర్ శిరీష, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


విజయా బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న కొప్పుల ఈశ్వర్

● కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

లోని వివిధ గ్రామాలకు చెందిన 17 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం పంపిణీ చేశారు. ఒక్కొరికి 51 వేల రూపాయల చొప్పున 8 లక్షల 67 వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం పేద కుటుంబాల వారిని ఆదుకోవడంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల పనితీరు పై సభ్యుల ఆగ్రహం

● సాదాసీదాగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

గొల్లపల్లి : గొల్లపల్లి మండల సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. పలువురు అధికారుల పనితీరు పై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సరెండర్ చేయాలని సభాముఖంగా డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వహన్మాండ్లు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అన్ని శాఖల పనితీరు పై సంబంధిత అధికారులు సమీక్షలు సభాముఖంగా చదివి వినిపించారు.

ఈ క్రమంలో వ్యవసాయ శాఖ పనితీరు పై సమీక్షిస్తుండగా తమ గ్రామంలో వ్యవసాయ శాఖకు సంబంధించిన పనులు సక్రమంగా కొ నసాగటం లేదని దీంతో రైతులు అన్ని విధాలుగా నష్ట పోతున్నారని వెన్గుమట్ల సర్పంచ్ సురిగినేని కమలాకర్ రావు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఇకమీదట అలాంటి పొరపాట్లు జరగకుండా తగు చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జ్ ఏవో కరుణ పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించటం లేదని, పర్యవేక్షణ లోపంతోనే ఇష్టారాజ్యాంగ కేంద్రాలను నిర్వహిస్తున్నారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మణె మ్మ సమీక్షా చదువుతుండగా వైస్ ఎంపీపీ ఎల్లాల నారాయణ రెడ్డి ఆరోపించారు.

విద్యుత్ శాఖ పనితీరు పై సమీక్షా చదువుతుండగా శ్రీరాములపల్లె ఎంపీటీసీ నేరెళ్ల గంగారెడ్డి, బీబీరాజ్ పలె, మల్లన్నపేట సర్పంచ్‌లు భీమ సంతోష్, దొనకొండ శేఖర్ ట్రాన్స్‌కో ఏఈ సత్యానారాయణ పనితీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ను మండలం నుంచి సరెండర్ చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వహన్మాండ్లు ఆధ్వర్యంలో సభ్యులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావును ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. భ్యులు లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. సమావేశంలో మారెకట్ చైర్మన్ భాషు నాయక్, తహసీల్దార్ సుమచౌదరి, ఎంపీడీవో నర్సయ్య, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జిల్లాకు వైద్య కళాశాల సాధిద్దాం

ధర్మపురి: జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల సాధించే వరకు కలిసి కట్టుగా పోరాటం చేద్దామని వైద్య కళాశాల సాధన సమితి, అఖిల పక్ష నేతలు ప్రకటించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో వైద్య కళాశాల సాధన సమితి, అఖిల పక్ష నేతల సమావేశం శనివారం జరిగింది. జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల ఇతర త్రా విషయాల గురించి చర్చించారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు సాగర్ రావు,ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, పంచాయితీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ నాగభూషణం, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైకుంఠం, శంకర్, శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సత్యం, నాయకులు రమణ, ఎల్లా గౌడ్, ఎంపీటీసీ దినేష్, రవి పాల్గొన్నారు.

మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి

ధర్మపురి: మండలంలో ఈ నెల 28 న సోమవారం జరిగే రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ పర్యటనను విజయవంతం చేయాలని ధర్మపురి పీఏసీఎస్ చైర్మన్ బాదినేని రాజేందర్ కోరారు. చీఫ్ విప్, ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ సూచన మేరకు ధర్మపురి మండలంలో ఐదు గ్రామాల్లో మంత్రులు ప్రారంభించే గోదావరి ఎత్తిపోతల పథకాల పనుల సంబంధించిన ఏర్పాట్లు, రాయపట్నం వద్ద నిర్వహించే బహిరంగ సభకు సంబందించిన ఏర్పాట్లను శనివారం ఆయన ఐడీసీ డీఈఈ కుమారస్వామి, జేఈ రాజయ్య, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. గోదావరి నది ఎత్తిపోతల పథకాలు ప్రారంభించడం ఐదు గ్రామాల రైతులకు వరంగా పేర్కొన్నారు. పెండింగ్ ప నులను ప్రతిష్టాత్మకం గా తీసుకుని చీఫ్ విప్, ఎంపీ త్వరితగతిన పూర్తి చేయించినట్లు తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీ మొండయ్య, ఏఎంసీ పాలకవర్గ సభ్యులు మురళి, అంజయ్య, మల్లయ్య, రామన్న, శ్రీనివాసగౌడ్, తిరుపతి, ప్రసాద్, నర్స య్య, రాజు పాల్గొన్నారు.

ఈఈ పై చర్యలు చేట్టాలని రాస్తారోకో

ధర్మపురి/వెల్గటూర్: పీఆర్ ఏఈఈ శ్రీకాంత్ ఆత్మహత్యకు కారకుడైన పీఆర్ ఈఈ రఘువీరారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కో రుతూ మండల కేంద్రంలో మాల మహానాడు ర్యంలో కార్యకర్తలు శనివారం రాస్తారోకో నిర్వహించారు. తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం వెల్గటూర్‌లో రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. చీఫ్‌విప్ ఈశ్వర్, తహశీల్దార్ రాజేష్, ఎస్సై వెంకటేశ్వర్ రావులకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మహానాడు అధ్యక్షులు చంద్రయ్య, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లింగన్న పె ద్దపెల్లి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

విలేకరుల ఫోన్ నంబర్లు

మెట్‌పల్లి	9985411297
మెట్‌పల్లి టౌన్	9908077733
ఇబ్రహీంపట్నం	9963596478
మల్లాపూర్	9949062917

ఆంధ్రజ్యోతి

మండల స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఇబ్రహీంపట్నం: ఈ నెల 30, 31వ తేదీల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే మండల స్థాయి పోటీలకు విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్లు ఎంఈవో నర్సింహమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 14, అండర్ 17 బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. అండర్14 విభాగంలో పాల్గొనే విద్యార్థులు ఎనిమిదో తరగతిలోపు ఉండాలని, అండర్ 17 విభాగంలో విద్యార్థులు తొమ్మిది, పదో తరగతి చదివి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా జనన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9440037393లో సంప్రదించాలని కోరారు.

చౌలమద్దిలో ఆసరా పింఛన్ల పంపిణీ

మెట్‌పల్లి: చౌలమద్ది గ్రామంలో శనివారం లబ్ధిదారులకు నూతనంగా మంజూరు అయిన ఆసరా పింఛన్ల ను సర్పంచ్ వాసాల లక్ష్మి భూమేశ్వర్ పంపిణీ చేశారు. తొమ్మిది మందికి మంజూరు అయిన ఫించన్ల మంజూరు పత్రాలను ఆమె అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి అశోక్ గౌడ్, కారోబార్ రాములు, నాయకులు వాసాల వినయ్, లింగారెడ్డి, చి న్న సాయన్న, రేగుంట రాజన్న, రాజేశ్, నరేశ్, పోస్టుమ్యాన్ రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో భారీ వర్షం



మల్లాపూర్‌లో పొంగి పొర్లుతున్న వరద నీరు

మెట్‌పల్లి: మెట్‌పల్లిలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులతో కూడి న వర్షం సుమారు రెండు గంటల పాటు కురిసింది. దీంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు కాలనీల్లోని ఇళ్ల ల్లోకి వర్షపు నీరు చేరి గృహయజమానులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం కారణంగా విద్యుత్ సరాఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులు, మురికికాలువలు వర్షపు నీటితో పొం గి పొర్లాయి. కూరగాయల మార్కెట్, చైతన్యనగర్, కళానగర్, రాంనగర్, గాజులపేట, బీడీ కాలనీ, ఐపీ కాలనీ, దీన్ దయాల్ నగర్‌లలోని కాలనీల్లో గల లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ఇక్కట్లు ఎదుర్కొన్నారు.

మల్లాపూర్‌లో 38.6 మిల్లీమీటర్ల వర్షపాతం ..

మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి కాలువలు, చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. 38.6 మిల్లీ మీటర్ల వర్షపా తం నమోదైనట్లు అధికారులురు. ఇబ్రహీంపట్నం మండలం గంగనాల నుంచి నీరు మండలంలోని మొగి లిపేట పెద్ద చెరువులోకి భారీగా చేరుకుంది. దీంతో చెరువు కింది ఆయకట్టుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ధర్మారంలోని ప్రభుత్వ పాఠ శాల ప్రహరీ కూలిపోయింది. కూలినగోడను ఎంఈవో శ్రీనివాస్, సర్పంచ్ మంగ రాజేందర్‌లు, ఎస్ ఎంసీ కమిటీ సభ్యులు పరిశీలించారు.

పాత పెన్షన్ పునరుద్ధరించడానికి ఆందోళనలు

మెట్‌పల్లి: పాత పెన్షన్‌ను పునరుద్ధరించడానికి రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించడానికి కార్యచరణను రూపొందిస్తున్నామని రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని జిల్లా, డివిజన్ కేంద్రాల్లోని రెవెన్యూ కార్యాలయాల ఎదుట సెప్టెంబర్ ఒకటో తేదీన భోజన విరామ సమయాల్లో ఆందోళనలు చేపడుతున్నామని పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎండీ వకీల్, కేంద్ర సంఘం అధ్యక్షుడు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్‌కు సన్మానం

మెట్‌పల్లి: కోరుట్ల పురాతన వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఎలుగూరి కిరణ్‌ను శనివారం మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్క సురేశ్ ఘనంగా సన్మానించారు. పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో కిరణ్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ పూదరి శ్యామ్ సుందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ వినోద్ పాల్గొన్నారు.

వైభవంగా గణనాథుడి కొలువు



మెట్‌పల్లిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న యువకులు



ఖాదీ వినాయకుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే



మల్లాపూర్‌లో కొలువైన వినాయకుడు

మెట్‌పల్లి: మెట్‌పల్లిని ఆయా గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మెట్‌పల్లి పట్టణం, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్‌పల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో ప్రధాన కూడళ్ళ వద్ద గణేష్ ప్రతిమలను ప్రతిష్ఠించారు. మెట్‌పల్లిలో సుమారు 300 వరకు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. వాసవిమాత ఆలయం, మార్కండేయ దేవాలయం, బోయవాడ లక్ష్మీ నృసింహస్వామి, కాశీబాగు హనుమాన్, చెన్నకేశవనాథ స్వామి, రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్ఏ, సుభాష్‌యూత్, సూర్యసేన, శివాజీనగర్ శివాజీ యువసేన, శాస్త్రీ యువజన, గంగపుత్ర సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నాయకులు, ప్రజాప్రతినిధులు, కుల, యువజన సంఘాల సభ్యులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు - సరోజ దంపతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి - సహదేవ్, వైస్ చైర్మన్ గంగాధర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందిస్తాయి...

- ఎమ్మెల్యే కల్వకుంట్ల

పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలో శుక్ర, శనివారాల్లో మెట్‌పల్లి ఖాదీ గ్రామో ద్యోగ్ ప్రతిష్టాన్ మండపంతో పాటు పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు - సరోజ దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి మండలంలో...

మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పలు ప్రధాన కూడళ్ళ వద్ద గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు, యువజనులు పూజలు నిర్వహించారు. గ్రామాల్లో వినాయక చవితి సందడి నెలకొంది. మేజర్ గ్రామ పంచాయతీ అయిన వెల్లుల్లలో అధిక సంఖ్యలో గణేష్ మండపాలను యువజనులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు విమల సాయిరెడ్డి, సర్పంచ్ సునీత సురేశ్, ఎంపీటీసీ సభ్యులు భూమేశ్వర్, సింగిల్ విండో చైర్మన్ మురళీధర్ రెడ్డి, నాయకులు మారుతి గౌడ్, ప్రసాద్ గౌడ్, వేంపేటలో సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు శేఖర్ గౌడ్, రాజమల్లయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, నాయకులు గంగాధర్, శేఖర్‌గౌడ్, నారాయణ, ముత్తయ్య రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



వెల్లుల్లలో పంపిణీ చేస్తున్న సర్పంచ్ సునిత



వినాయకులను పంపిణీ చేస్తున్న నాయకులు

మల్లాపూర్ మండలంలో...

శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గణపతి విగ్రహాలను ప్రతిష్టాపించారు. యువజన సంఘాలు, కుల సంఘాలు, యూత్ నాయకులు వినాయక విగ్రహాలను ప్రతిష్టాపించారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇబ్రహీంపట్నం మండలంలో...

శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాలలో గల దేవాలయాల్లో యూత్ సభ్యులు, కుల సంఘాల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ప్రతిష్టాపించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

విస్తృతంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

మెట్‌పల్లి: పట్టణంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఉచితంగా పంపిణీ చేశారు. కేడీసీసీ బ్యాంకు సమీపంలో యువ భారత్ హెల్ప్ సొసైటీ, ఆర్యవైశ్య సంఘం, స్నేహాల ఫ్రెండ్స్ అసోసియేషన్ తదితర సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా ఎంపిణీ నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ సరాఫరా చేయించిన పలు వినాయక విగ్రహాల మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు యువజన, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. పాత బస్టాండు వద్ద మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు అయిదు వందల విత్తన మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలీస్ శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, గంగాజీవన్, రాజేశ్వర్ గౌడ్, రాజమల్లయ్య, రాకేశ్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి మండలంలో....

వెల్లుల్లలో శుక్రవారం సర్పంచ్ సంటి సునిత సురేశ్, మాజీ సర్పంచ్ మారు సాయిరెడ్డిలు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రదాన చౌరస్తా వద్ద విగ్రహాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎగోలపు భూమేశ్వర్, మాజీ ఎంపీపీ తొగిటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసవి మాత దేవాలయంలో

మెట్‌పల్లి: వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో శనివారం భక్తులు, ఆర్యవైశ్యులు విశేష పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దొంతుల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. కార్యక్రమంలో సంఘ నాయకులు చొక్కయ్య, పెంటయ్య, ప్రభాకర్, గణేశ్, కిరణ్‌కుమార్, మారుతీ పాల్గొన్నారు.



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



గణనాథునికి పూజలు చేస్తున్న ఆర్యవైశ్యులు

వాడవాడలా హరితహారం

మెట్‌పల్లి: పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం హరితహారం కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండ డంతో మూడో విడత హరితహారం కార్యక్రమాన్ని చురు కుగా జరుపుతున్నా రు. అంగడి బజార్ సమీపంలోని కాలనీలో మున్సిపల్ కౌన్సిలర్ చెర్లపల్లి పద్మ, చెర్లపల్లి ఆనంద్ గౌడ్‌లు మొక్క లు నాటారు. ట్రీ గార్డులను ఏర్పాటు చేశారు. నాటిన మొక్కలకు నీరు పోశారు. కార్యక్రమంలో పలువురు యువజనులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సకాలంలో టీకాలు వేయించాలి...

కోరుట్ల: తట్టు, రూబెల్లా టీకాలను చిన్నారులకు సకాలంలో వేయించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సమియోద్దిన్ పేర్కొన్నారు. శనివారం కేరళ హైస్కూల్‌లో విద్యార్థులకు త ట్టు, రూబెల్లాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు మసూద్, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు క్రీడాకారుల ఎంపిక

జగిత్యాల అర్బన్: ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ విభాగంలో క్రీడాజట్టుకు ఆదివారం క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా సెక్రటరీ బి.అనంత రెడ్డి ప్రకటనలో తెలిపారు. జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్‌లో ఉదయం 9 గంటలకు ఎంపిక ఉంటుందని, జనవరి 01, 2004 తర్వాత జన్మించిన క్రీడాకారులకు మాత్రమే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఆధార్‌కార్డుతోపాటు పాఠశాల నుంచి జారీ చేసే బోనఫైడ్ ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని సూచించారు.

సబ్సిడీ గొర్రెల పరిశీలన

సారంగాపూర్: ప్రభుత్వం గొల్లకుర్మలకు పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెలను శనివారం జిల్లా పశువైద్యాధికారి అశోక్‌రాజ్ బట్టపెల్లి, సారంగాపూర్ గ్రామాల్లో పర్యటించి పరిశీ లించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాటాడారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై జాగ్రత్తగా వ్యవహరించాలని, వ్యాధులు సంక్రమించిన వెంటనే పశువైద్యాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి శిరీషా, సర్పంచ్‌లు గుర్రంస్వామి, ఆసాల జయ, మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

బీర్‌పూర్‌లో భారీ వర్షం

బీర్‌పూర్: మండలంలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. కురిసిన వర్షానికి గ్రామాల్లోని చిన్న చిన్న చెరువులు, కుంటలు నిండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. మండలంలో 45.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

సారంగాపూర్: మండలంలో శుక్రవారం రాత్రి భారీవర్షం కురవడంతో చెరువులు, కాలువలు నీటితో కళకళలాడుతున్నాయి. దీంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

భక్తులను బెదిరించడం సరికాదు

బీర్‌పూర్: వినాయక మండపాల వద్ద ఉంటున్న భక్తులను బెదిరించడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు బోరె నగేష్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద కాషాయం జెండాలు కట్టవద్దని అధికారి బెదిరిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో రఘువీర్ రెడ్డి, భైరవేణి సత్యనారాయణ, సిరిసినల్ రాజేందర్, తిరుపతి, రాజేందర్, సుధాకర్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు ఆందోళనలు

జగిత్యాల టౌన్: పాతపెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం దశలవారీగా ఆందోళనలు చేపట్టాలని తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ జగిత్యాల జిల్లా శాఖ నిర్ణయించినట్లు గౌరవాధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. ఈనెల 30న జిల్లా, మండల, డివిజన్ కేంద్రల్లో ఉద్యోగుల ర్యాలీ నిర్వహించాలని, సెప్టెంబరు ఒకటో తేదీన భోజన విరామ సమయంలో నిరసన చేపట్టాలని పేర్కొన్నారు. శశిధర్, వకీల్, తిరుమల్‌రావు, సత్యం, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీని బలోపేతం చేయాలి

జగిత్యాల టౌన్: జిల్లాలో బహుజన సమాజ్‌పార్టీని బలోపేతం చేసేలా కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాతంగి అశోక్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జిగా గోపాల భూషణ్‌రావు, ప్రధాన కార్యదర్శిగా మ్యాడారపు సుదర్శన్, కార్యదర్శిగా తాళ్ల తిరుపతిని నియమించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కూర్మాచలం ఉమామహేష్, నాయకులు పాల్గొన్నారు.

అగ్రవర్ణాల పేదలకు కల్యాణ లక్ష్మి వర్తింపజేయాలి

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే



సారంగాపూర్‌లో..

రాయికల్: బీసీ, మైనారిటీలకు అందిస్తున్న కల్యాణలక్ష్మి పథకాన్ని అగ్రవర్ణాల్లోని పేదలకు వర్తింపజేయాలని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కోరారు. శనివారం రాయికల్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో 24మందికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి పథకాన్ని ఈబీసీ కులాలకు వర్తింపజేయాలన్నారు. అగ్రవర్ణాల్లోనూ పేదలు ఉన్నారని గుర్తు చేశా రు. గతప్రభుత్వాలు బాలికల అభివృద్ధికోసం అమలు చేసిన బాలికా సంవృద్ధియోజన పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. కల్యాణలక్ష్మి పథకం అర్హుల ఎంపికలో ప్రాధాన్యం ఇచ్చినట్లే లబ్ధిదారుల తొలగింపు విషయంలో ఎమ్మెల్యేలకు సమాచారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడాలపూర్ణిమ తిరుపతి, జడ్పీటీసీ గోపిమాధవిరాజరెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ లింగంగౌడ్, మండల ఉపాధ్యక్షులు ఆడెపు లక్ష్మీనారాయణ, ఎంపీటీసీలు ఎద్దండి సింధూజ దివాకర్, కట్కం సులోచన రాజేశం, బూర్గుల రాజేంధర్, తహసీల్దార్ చంద్రప్రకాశ్, ఎంపీడీవో శివాజీ పాల్గొన్నారు.

● అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మండలంలోని భూపతిపూర్‌లో శనివారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పర్యటించారు. రూ.10లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం 2వ వార్డులో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోపిమాధవిరాజరెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ లింగంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్‌లు కోల శ్రీనివాస్, రవీంధర్‌రావు, సర్పంచ్ గుర్రం భావనా మహేంధర్ గౌడ్, ఎంపీటీసీ మంగళారపు రాధమ్మ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ మహేశ్వర్‌రావు ఉన్నారు.

● వీరాపూర్‌లో విగ్రహాల పరిశీలన

వీరాపూర్‌లో ఇటీవల బయల్పడిన దేవతా విగ్రహాలను ఎమ్మెల్యే పరిశీలించారు. దేవాలయ నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఆలూరు సర్పంచ్ రాంరెడ్డి ఉన్నారు.

సారంగాపూర్: ఆర్థికంగా వెనకబడిన కులాల వారికి కల్యాణలక్ష్మి పథకాన్ని వర్తింపజేసే విధంగా జీవో జారీ చేయాలని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అర్పపల్లి, రంగపేట, కోనాపూర్, రేచపల్లి, లక్ష్మిదేవిపల్లి పోతారం గ్రామాలకు చెందిన 14మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కులాల వారికి కల్యాణలక్ష్మి వర్తింపజేసేందుకు అసెంబ్లీలో ముఖ్యమంత్రితో చర్చించామన్నారు. ఎంపీపీ కొల్ముల శారద, తహసీల్దార్ కె. వసంత, సర్పంచ్‌లు తోడేటి శేఖర్ గౌడ్, బేతి సరితపూర్ణచందర్ రెడ్డి, మద్దెల ఆనంద్, భైరి మల్లేశం, భూక్య లావణ్య గంగాధర్, కంచర్ల శ్యామల, వీఆర్‌వోలు సత్యనారాయణ, భూమయ్య పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే తెగుళ్ల నివారణ



మొక్క నాటుతున్న జిల్లా వ్యవసాయాధికారి

రాయికల్: పంటలకు తెగుళ్ల సోకే పరిస్థితి నెలకొందని, అప్రమత్తంగా ఉంటేనే నివారణ సాధ్యమవుతుందని జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని ఆలూరు గ్రామంలో శనివారం గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలకు సోకే చీడ పీడల నివారణకు అధికారుల సలహాలు పాటించాలన్నారు. రసాయనిక ఎరువులు వాడితే పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గుతుందన్నారు. వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు అందించే పద్ధతులను సాగులో అవలంబించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అడవుల అభివృద్ధికి హరితహారం కార్యక్రమం అమలు చేస్తోందని, రైతులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సాగు భూముల్లో పొలం గట్ల వెంట పండ్లు, నీడను ఇచ్చే మొక్కలను నాటాలని సూచించారు. అనంతరం టేకు మొక్కలు నాటారు. ఏడీఏ రాజేశ్వర్, ఏవో అనీల్, ఏఈవోలు సౌందర్య, నరేందర్ సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ రాజన్న పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీతకు సన్మానం

జగిత్యాల రూరల్: హరితమిత్ర రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న మోరపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు జూపాక సుదర్శన్‌ను టీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రౌతు గంగాధర్, సర్పంచులు మహిపాల్ రెడ్డి, నరేష్, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధిపై అవగాహన

జగిత్యాల రూరల్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 50మంది నిరుద్యోగులకు వివిధ కోర్సుల గురించి వివరించారు. సర్పంచ్ గుంటి గంగారాం మాట్లాడుతూ అవకాశాలను సద్వినియోగం చేసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటి శేఖర్, గుంటి రవి, గణేష్, కళ్యాణ్, మహేష్, సాయికుమార్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

యోగా చాంపియన్ షిప్‌లో జగిత్యాల విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల అర్బన్: కరీంనగర్‌లోని డాక్టర్ అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 24న నిర్వహించిన జిల్లా స్థాయి యోగా ఛాంపియన్ షిప్‌లో జగిత్యాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జగిత్యాల పట్టణంలోని గొల్లపల్లి రోడ్‌లో కేజీఆర్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఎదులాపురం అభిరామ్ రెండోస్థానంలో, అయిందాల శశాంక్ మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల కరస్పాడెంట్ క్యాతం గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కణ్ణన్, వైస్ ప్రిన్సిపాల్ శారద, యోగ మాస్టారు మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా



కర పత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

జగిత్యాల అర్బన్: కస్తూర్బా గాంధీ పాఠశాలల్లోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట రాజేష్, డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రం ఆవిష్కరించారు. 10వ పీఆర్‌సీ ప్రకారం వేతనాలను పెంచాలని, హెల్త్ కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కెబిబివి సీఆర్‌టీలు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎంపీపీ

బీర్‌పూర్: బీర్‌పూర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నూతన వధువులకు శనివారం కల్యాణలక్ష్మి పథకం కింద 13మందికి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీపీ కొల్ముల శారద, తహసీల్దార్ రాజేందర్, సింగిల్ విండో చైర్మన్ రాంచందర్ రావు వారికి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోమన్‌పల్లి అనితగంగాధర్, ఎంపీటీసీ మసర్తి జెమునరమేష్, ఆర్ఐ ముక్తారలీ, వీఆర్‌వోలు సంజీవ్, నచ్చయ్య, భూమయ్య, నర్సయ్య, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల ఆటాపాట



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

రాయికల్: పలు సినీ జానపద గీతాలపై విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాయికల్ మండలక్లబ్‌లో శనివారం ప్రణుతి కళాశాల ఫ్రేషర్స్‌డే వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన ఎస్ఐ శివకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తురగ రాజరెడ్డి, కళాశాల చైర్మన్ మ్యాకల రమేష్, డైరెక్టర్‌లు మచ్చశేఖర్, ఉడుత రమేష్, దిలీప్, సతీష్, సంజీవ్, రాము, రాజయ్య, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల ఫోన్ నంబర్లు

కోరుట్ల	9440008586
కోరుట్ల రూరల్	9866572490
కథలాపూర్	9989472898

మాటుకాలువ అడ్డుకట్ట ధ్వంసం



ధ్వంసమైన మాటుకాలువ అడ్డుకట్ట

కోరుట్లరూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన మాటు కాలువ అడ్డుకట్టను శనివారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. అయిలాపూర్ గ్రామశివారులోని పెద్ద చెరువులోకి యూసుఫ్‌నగర్ గ్రామంలోని చెరువు నుంచి మాటు కాలువ ద్వారా సాగునీరు సరాఫరా అవుతుంది. కొంతకాలంగా మాటు కాలువ మరమ్మత్తులను అధికారులు పూర్తి చేశారు. అయిలాపూర్ పెద్ద చెరువులోకి మాటు కాలువ డిస్ట్రిబ్యూటర్ ద్వారా నీటిని సరాఫరా చేసేవారు. యూసుఫ్‌నగర్ శివారులో నూతనంగా నిర్మాణం చేసిన డిస్ట్రిబ్యూటర్ అడ్డుకట్టను ఏర్పాటు చేయగా నీటి ప్రవాహం తగ్గిపోయింది. అయితే ఎత్తు ఎక్కువగా ఉండడం వల్ల నీరు రావడం లేదని పేర్కొంటూ గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుతున్న ఏనుగు మనోహర్‌రెడ్డి

కథలాపూర్: కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి టీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, నియోజకవర్గ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని దుంపేట, పోసానిపేట గ్రామాలకు చెందిన దాదాపు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో మనోహర్‌రెడ్డి నేతృత్వంలో చేరారు. కార్యక్రమంలో నాయకులు బొలుమల్ల గంగాదర్, దాసరి గంగాదర్, అజీం, గాండ్ల స్వామి, పంజాల రాములు తదితరులున్నారు.

సకాలంలో లింకేజీ పూర్తి చేయాలి

కోరుట్లరూరల్: ఉపాధి కూలీలకు సంబంధించిన బ్యాంకు ఖాతాలు, ఆధార్ లింకేజీ పనులను త్వరితగతంగా పూర్తి చేయాలని కోరుట్ల ఎంపీడీవో సంతోష్‌కుమార్ సూచించారు. శనివారం మండల పరిషత్ సమావేశమందిరంలో ఉపాధి హామీ ఉద్యోగులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించడానికి బ్యాంకు ఖాతాలు, ఆధార్ లింకేజీలను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

వైకుంఠధామ నిర్మాణాల పరిశీలన

కోరుట్లరూరల్: పైడిమడుగు, జోగిన్‌పల్లి, మాదాపూర్ గ్రామాల్లో శనివారం ఎంపీడీవో సంతోష్‌కుమార్ వైకుంఠ ధామ నిర్మాణాలను గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, టీఆర్ఎస్ నాయకులు తుకారాం, పల్లికొండ నరేశ్ పాల్గొన్నారు.

కోరుట్లలో ముదిరాజ్‌ల ఆందోళన

కోరుట్ల: ముదిరాజ్‌లను కులస్థులను బీసీ డీలోంచి నుంచి బీసీ ఏలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ముదిరాజ్ సంఘ నాయకులు శనివారం ఆందోళన చేశారు. భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు వినతిపత్రాలను సమర్పించారు. తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కోరుట్ల ముదిరాజ్ సంఘ నాయకులు గెల్లె గంగాదర్, ఉరుమడ్ల చరణ్, పాతర్ల నర్సయ్య, ఉరుమడ్ల శ్రీనివాస్, బాబురావు, రవీంద్ర రాజ్, లింగారెడ్డి పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథులు



మాదాపూర్‌లో కొలువైన వినాయకుడు



గణనాథుడిని ఊరేగిస్తున్న నిర్వాహకులు



కోరుట్లలో గణనాథునికి ప్రత్యేక పూజలు

కోరుట్ల: పట్టణంలో వినాయక నవరాత్రోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పలువురు కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయకులు ప్రత్యేక పూజలందుకుంటున్నాయి. పట్టణంలోని పలు దేవాలయాల్లో వినాయక నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన సుమారు మూడొందల విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కోరుట్ల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వినాయక నవరాత్రోత్సవాల్లో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు-సరోజ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక పూజల్లో మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు డాక్టర్ అనూప్‌రావు, పట్టణ అధ్యక్షుడు అనిల్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాజేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



వినాయకుని ఊరేగింపులో సంఘ నాయకులు

కోరుట్ల మండలంలో...

కోరుట్లరూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాల్లో పలు కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్టాపించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సహకార సంఘాల అధ్యక్షులు, వీడీసీ నాయకులు, కుల, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అయిలాపూర్‌లో కొలువైన మట్టి వినాయకుడు

సీఎం సహాయనిధితో ఆర్థికంగా ఆసరా

కోరుట్లరూరల్: ముఖ్యమంత్రి సహాయనిధితో పేద ప్రజలకు ఆర్థికంగా ఆసరా లభిస్తోందని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మోహన్‌రావుపేట గ్రామానికి చెందిన గంగుకు 24 వేలు, రామేశంకు 28 వేలు, పైడిమడుగు గ్రామానికి చెందిన రాజేశంకు 27 వేల విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రాజేశ్, చిన్నమెట్‌పల్లి, పైడిమడుగుల సింగిల్‌విండో చైర్మన్‌లు కారుగూరి నర్సయ్య, కాశిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అన్నం అనిల్ పాల్గొన్నారు.

కోరుట్ల పట్టణంలో...

పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పలువురు లబ్ధిదా రులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను శనివారం ఎమ్మె ల్యే కల్వకుంట్ల పంపిణీ చేశారు.



బాధితురాలికి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే

పట్టణంలోని 22వ వార్డుకు చెంది న హర్షత్‌కు 3 లక్షలు, పదో వార్డుకు చెందిన తస్లీం ఫాతిమాకు 60 వేలు, 19వ వార్డుకు చెందిన కే రాజుకు 10,500 చొప్పున మం జూరైన సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్, పట్టణ అధ్యక్షుడు అనిల్, నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.

బండి రాజన్‌బాబు వర్ధంతి

కోరుట్ల: కోరుట్ల కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బండి రాజన్‌బాబు వర్ధంతిని నిర్వహించారు. పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద రాజన్‌బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కోరుట్ల కెమెరా క్లబ్ అధ్యక్షుడు కొక్కుల మురళీ, ప్రధాన కార్యదర్శి చలిగంటి వినోద్‌కుమార్, సభ్యులు ఆడెపు శ్యామ్ పాల్గొన్నారు.

కోరుట్లలో అరుదైన శస్త్ర చికిత్స

- 3 కిలోల కణతి తొలగింపు

కోరుట్ల: పట్టణంలోని కోరుట్ల నర్సింగ్ హోమ్‌లో శనివారం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి 3 కిలోల కణతి తొలగించారు. పట్టణానికి చెందిన శకీరా బేగం అను మహిళ కడుపు నొప్పితో పట్టణంలోని కోరుట్ల నర్సింగ్ హోమ్‌లో చికిత్స నిమిత్తం చేరింది. వైద్యురాలు స్వాతి అనూప్ పరీక్షించి ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. వైద్యురాలు స్వాతి అనూప్, డాక్టర్ అనూప్‌రావు, డాక్టర్ నారాయణ, జగదీశ్‌ల బృంద సభ్యుల సహాయంతో ఆపరేషన్ చేసి కణతి తొగించారు. శస్త్ర చికిత్స చేసి 3 కిలోల కణతిని తొలగించారు.



ఆపరేషన్ చేసిన డాక్టర్ స్వాతి అనూప్

మద్దుల చెరువు వద్ద బీజేపీ ఆందోళన

- లీకవుతున్న మత్తడి నీరు,
- ఆగ్రహం వ్యక్తం చేసిన నేతలు

కోరుట్ల: పట్టణంలోని మద్దుల చెరువు వద్ద శనివారం బీజేపీ నాయకులు ఆందోళన చేశారు. గత రాత్రి కురిసిన భారీ వర్షానికి మద్దుల చెరువులో నీటి సామర్థ్యం పెరిగింది. అయితే సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల నీరు లీకేజీ అవుతున్న విషయం తెలుసుకున్న మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్, వార్డు కౌన్సిలర్ ఇందూరి సత్యం ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేశారు. మద్దుల చెరువు వద్ద మత్తడి నీరు లీకవడం అధికారుల నిర్లక్ష్యమేనని ఆరోపించారు. ఉన్నతాధికారులు పరిశీలన జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

సువర్ణ దుర్గాసేవ సమితి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల తయారీ

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని అష్టలక్ష్మి ఆలయ ఆవరణలో సువర్ణదుర్గా సేవసమితి ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రముఖ వేదపండితుడు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక కార్యక్రమానికి విగ్రహ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్, గుగ్గిళ్ల హరీష్, వీరబత్తిని శ్రీనివాస్, అనుమల్ల శ్రీనివాస్, రంగు గోపాల్, గరిపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన వినాయకులు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే మార్కెట్, టవర్ ప్రాంతం జనంతో కిటకిటలాడింది. బల్దియా ఆధ్వర్యంలో టవర్ వద్ద, అభయాంజనేయ స్వామి ఆలయంలో, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎస్పీ అనంత శర్మ, బల్దియా చైర్ పర్సన్ విజయలక్ష్మిదేవేందర్ రెడ్డి మట్టి విగ్రహాలతో పాటు ప్రతీ ఒక్కరికి మొక్కలను అందజేశారు. అభయాంజనేయ స్వామి ఆలయంలో ఎస్పీ అనంత శర్మ మట్టి గణపతులను పంపిణీ చేసి మొక్కలు నాటారు. 38 వార్డుల్లో వినాయకులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రతిష్ఠించారు.° కొలువుదీరిన గణపతులకు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బల్దియా చైర్ పర్సన్ విజయలక్ష్మిదేవేందర్ రెడ్డి, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ కుమార్, కౌన్సిలర్లు పూజలు చేశారు.

● దుబాయ్‌లో వినాయక చవితి..

దుబాయ్‌లో వినాయక చవితి వేడుకలను తెలుగువారు ఘనంగా జరుపుకున్నారు. దుబాయ్‌లోని జబ్‌లాలిలో ప్రముఖ ఎస్ఆర్ఆర్ బిల్డింగ్ మెటీరియల్ కంపెనీలో జగిత్యాలకు చెందిన వ్యక్తులు వినాయకుడిని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో తోట రాము, గణేష్ పాల్గొన్నారు.


టవర్ వద్ద మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఎస్పీ, చైర్ పర్సన్

● మట్టి విగ్రహాల పంపిణీ

జగిత్యాల అర్బన్: జగిత్యాల పట్టణంలోని యూరోకిండర్ గార్డెన్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. కరస్పాండెంట్ అనుమల్ల శ్యాం, ప్రిన్సిపాల్ పల్లికొండ కిరణ్ పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్: జగిత్యాల మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గణపతి మండపాలలో విగ్రహాలను ప్రతిష్టించారు.సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, యువతి యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

● ప్రశాంతంగా జరుపుకోవాలి

గణపతి నవరాత్రుల ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల మండలం ధరూర్‌లోని వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మండల అధ్య క్షుడు రౌతు గంగాధర్, కొలుగూరి శ్రీనివాస్ రావు, పడకంటి వెంకన్న, మ్యాదరి శ్రీనివాస్, రాజం పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి వేడుకలను శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

● లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

వినాయక చవితి సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం భక్తులకు ఉచితంగా వంద మట్టి విగ్రహాలను అందజేశారు. అధ్యక్షులు బత్తిని భూమయ్య, కార్యదర్శి కొయ్యడి మహిపాల్, సభ్యులు రమేష్, అనీల్, మోర హన్మాండ్లు, అంజనేయులు ఉన్నారు.

● లడ్డూ అందజేత

రాయికల్: రాయికల్ పట్టణానికి చెందిన మున్నా ఐదు గణేష్ మండపాలకు మొత్తం 30కిలోల లడ్డూలను శుక్రవారం అందజేశారు. ప్రతీ గణేష్ విగ్రహం వద్ద నిమజ్జనం రోజు పూజలు నిర్వహించి లడ్డూ వేలం వేస్తారు. లడ్డూ అందజేసి హిందూ, ముస్లింల ఐక్యతను చాటిన యువకుడి ఆలోచనను గ్రామస్థులు అభినందించారు.

బీర్‌పూర్: మండలంలోని 11గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో గ్రామానికి చెందిన యువకులు మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజలు చేశారు.

సారంగాపూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా విఘ్నేశ్వర ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు చేశారు.


పూజలు నిర్వహిస్తున్న డాక్టర్ సంజయ్ కుమార్


దుబాయ్‌లో వినాయకుడికి పూజలు


రాయికల్‌లో లడ్డూ అందజేస్తున్న ముస్లిం యువకుడు

6వ రోజుకు వైద్యుడి దీక్ష

జగిత్యాల అర్బన్: జగిత్యాలలో ప్రభుత్వ మెడికల్ ఏర్పా టు చేయాలని స్థానిక శివగంగ అస్పత్రి ఎదుట డాక్టర్ రవిశంకర్ సిరికొండ చేపట్టిన నిరాహార దీక్ష శనివారానికి ఆరోం ోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాల సాధనే లక్ష్యంగా దీక్ష చేపట్టినట్లు, ప్రభుత్వం స్పందించే వరకు దీక్ష కొనసాగించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ముస్లిం సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ రియాజ్‌మామ దీక్షకు సంఘీభావం తెలిపారు.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జాక్టో ఏర్పాటు

జగిత్యాల అర్బన్: జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాలలో శుక్రవారం అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జాక్టోను ఏర్పాటు చేశారు. జాక్టో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు సూద రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 16 ఉపాధ్యాయ సంఘాలతో జాక్టోను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జాక్టో ద్వారా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషిచేయనున్నట్లు వివరించారు. సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా జాక్టో ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో నిరసన ర్యాలీలు, కలెక్టర్‌లకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు వివరించారు. జాక్టో స్టీరింగ్ కమిటీ సభ్యులుగా తుంగూరి సురేష్, కట్టా రవీంద్రాచారి, పి.రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, భైరం హరికిరణ్, రాంచంద్రం, రఘుపతి, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

జగిత్యాల టౌన్: ధర్మపురి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో వంటమనిషి రమాదేవి ప్రమాదవశాత్తు మృతి చెందిందని, నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ ఫోరం అధ్యక్షుడు కూర్మాచలం ఉమామహేష్ డిమాండ్ చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముల్కల మల్లేష్, రమేష్, రాజేశ్వర్, వెంకటేష్, రవి తదితరులు ఉన్నారు.

సామూహిక సెలవు పోస్టర్ ఆవిష్కరణ

బీర్‌పూర్: ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ సామూహిక సెలవు పెట్టి జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సామూహిక దీక్షకు ఉపాధ్యాయులు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. శనివారం బీర్‌పూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ రాజేందర్ సెప్టెంబరు 1న నిర్వహించే సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎస్సై ఆరోగ్యం, గొడుగు మధుసూదన్, రాకం రవి, దాసరి మహేందర్, చంద్రశేఖర్, శ్రావణ్ కుమార్, వీఆర్‌వో సంజీవ్, నచ్చయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలు వేయించాలి

జగిత్యాల రూరల్: చిన్నారులు, విద్యార్థులకు తప్పనిసరిగా ఎంఆర్ టీకాలు వేయించాలని సర్పంచ్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మోరపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎంఆర్ టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలల్లో పీఈటీ పోస్టులను భర్తీ చేయాలి

జగిత్యాల అర్బన్: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న పీఈటీ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయాలని జిల్లా ప్రైవేట్ పీఈటీల సంఘం నాయకులు డీవీఈవో, ఆర్జేడీ సుహాసినికి శనివారం వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని మినిస్టేడియంలో పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల వి-19 జూనియర్ కళాశాలల క్రీడలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం ఆమె జగిత్యాలకు వచ్చారు. వాలీబాల్, హ్యాండ్ బాల్, టెన్నికాయిట్‌ను పర్యవేక్షించారు. క్రీడాకారులకు ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో పీడీలు మధుజాన్సన్, రవికుమార్, ప్రైవేట్ పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


క్రీడలను పర్యవేక్షిస్తున్న డీవీఈవో సుహాసిని

అంధకళాకారుడికి చేయూత

జగిత్యాల టౌన్: అంధకళాకారుడికి ఓ వైద్యుడు చేయూతనందించాడు. అతని పాటలకు ముగ్ధుడై పియానో అందజేశాడు. జిల్లా కేంద్రానికి చెందిన నాగరాజు పుట్టుకతోనే అంధుడు. చిన్నప్పటి నుంచి అయ్యప్ప స్వామి ఆలయంతో పాటు పలు ఆలయాల్లో భజనల్లో పాల్గొంటు అద్భు తమైన భక్తిపాటలు పాడుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అంధకళాకారునికి అండగా ఉండేందుకు ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు, సామాజిక కార్యకర్త ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి నాగరాజుకు ఫియానో అంద జేశారు. భూముల రాజేష్, సుదాకర్, శ్రీనివాస్, సునీల్, శ్రీచంద్రజ, శ్రీశరణ్ పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సంజయ్ కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్: జిల్లా విద్యుత్ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్వాగత్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన విద్యుత్ కార్మికుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగుల కృషితోనే నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు వీలవుతుందన్నారు. విద్యుత్ కార్మికుల సమస్యలను ఎంపీ కవిత దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. విద్యుత్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.వి.జాన్సన్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ కె.ప్రకాష్‌పాల్గొన్నారు.

సినిమా గైడ్

జగిత్యాల

బాలాజీ - ఫిదా
దుర్గరాజ కళా మందిర్ - వీఐపీ-2
నటరాజ్ - జన జానకి నాయక
శ్రీ శ్రీనివాస - అర్జున్ రెడ్డి
శ్రీరామ- నేనే రాజు..నేనే మంత్రి

రాయికల్

రాజశ్రీ - పటేల్ సర్..
మహేశ్వరి - శమంతకమణి

పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో..

ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

● విధులకు వెళుతూ తుపాకీతో కాల్చుకున్న చంద్రయ్య.. ● డిప్రెషన్‌తోనే ఆత్మహత్య.. పోలీసు కమిషనర్







చంద్రయ్య, మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఐజీ రవివర్మ..ఇన్‌సెట్‌లో చంద్రయ్యగౌడ్(ఫైల్)..రోధిస్తున్న భార్య, కుటుంబ సభ్యులు

కరీంనగర్ క్రైం : కరీంనగర్ పోలీసు హెడ్‌క్వార్టర్స్ నిత్యం పోలీసుపహారాలో ఉంటుంది. చీమ చిటుక్కుమన్నా అప్రమత్తమయ్యే పోలీసులు ఒక్కసారిగా తుపాకీ పేలిన శబ్దం వినపడింది.. ఉలిక్కిపడిన పోలీసు అధికారులు, సిబ్బంది తేరుకునేలోపు పక్కనే రక్తపుమడుగులో ఏఆర్ కానిస్టేబుల్ చంద్రయ్య పడిఉన్నాడు. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఆర్మ్‌డ్ రిజర్వు ఫోర్స్ (ఏఆర్) విభాగానికి చెందిన కానిస్టేబుల్ దూలం చంద్రయ్యగౌడ్ (44) తుపాకితో కా ల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

కరీంనగర్ జైలులోని ఖైదీలను ఆసుపత్రికి తీసుకు వెళ్లేందుకు ఎస్కార్ట్ విధులకు హాజరయ్యేందుకు ఆయుధాగారం(బెల్‌ఆఫ్‌ఆర్మ్స్) నుంచి తుపాకిని తీసుకున్న వెంటనే ఆయుధాగారం వెనుకవైపున ఉన్న తన బైక్ వద్దకు వెళ్లిన చంద్రయ్య నోటిలో తు పాకి పెట్టుకుని కాల్చుకున్నాడు. దవడ భాగం నుంచి వెళ్లిన తూటా తల వెనుకభాగంలో నుంచి బయటకు వచ్చింది. తుపాకీలో 20 రౌండ్లు తూటాలు ఉండగా ఒక రౌండ్ మాత్రమే ఫైర్ అయింది. అప్ప డే తుపాకి తీసుకున్న చంద్రయ్యకు తుపాకి శుభ్రం చేయాల్సిన అవసరంలేదు. తుపాకిని 'కాక్' చేయకుండా తూటాలు బయటకు రావు. ఇటువంటి సందర్భంలో మిస్‌ఫైర్ అయ్యే అవకాశం లేదని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. చంద్రయ్య తుపాకితో కాల్చుకున్న సమయంలో ఒక కానిస్టేబుల్, మరొక హోంగార్డులు ప్రత్యక్షంగా చూశారు. వారు అక్కడికి వేళ్లే సరికే చంద్రయ్య రక్తపుమడుగులో ప్రాణాలు విడిచాడు. మృతదేహానికి మీటర్ దూరంలో ఖాళీ తూటా పడింది. తుపాకి పేలిన శబ్దంతో హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న పోలీసులందకు ఒక్కసారిగా సంఘటనా స్థలానికి చేరుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అధికారుల సూచనలతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చంద్రయ్య ఆత్మహత్యకు స్పష్టమైన కారణాలు తెలియరావటంలేదు. చంద్రయ్యకు ఆర్థిక ఇబ్బందులు ఏమీలేవని తెలిసింది. విధులకు హాజరయ్యేందుకు రాంనగర్‌లోని ఇంటి నుంచి వెళ్లిన చంద్రయ్య ప్రమాదవశాత్తు ఎస్ఎల్ఆర్ మిస్‌ఫైర్‌తో మృతి చెందాడని అతడి భార్య కృష్ణ వేణి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నది. సంఘటనా స్థలాన్ని కరీంనగర్ డీఐజీ సి రవివర్మ, పోలీసు కమిషనర్ విబి కబలాసన్‌రెడ్డి పరిశీలించారు. చంద్రయ్య మృతదేహానికి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చంద్రయ్య కొంత కాలంగా డిప్రెషన్‌కులోనయ్యాడని, చికిత్సకూడా తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు కమిషనర్ తెలిపారు. ఆరేళ్లుగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో పనిచేసి ఆగస్టు 1వ తేదీన తిరిగి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని ఏఆర్ విభాగంలో రిపోర్ట్ చేశాడని తెలిపారు. విజిలెన్స్ విభాగంలో పనిచేసిన సమయంలో ఇసుకదందాలో తలదూర్చినట్లు స్థానికుల నుంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందగా దీనిపై శాఖాపరంగా విచారణ జరగుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై విజిలెన్స్ ఏఎస్పీ వెంకటరెడ్డిని అడగగా అటువంటిదేమి లేదని తెలిపారు. చంద్రయ్యకు భార్య కొడుకు రాహుల్, కూతురు రవినలుండగా కొడుకు, కూతుళ్లు ఇద్దరు ఇంజనీరింగ్ చదువుతున్నారు. చంద్రయ్యది కరీంనగర్ మండలం బావుపేట స్వగ్రామం కాగా కరీంనగర్‌లోని రాంనగర్‌లోనే ఇళ్లు నిర్మించుకుని ఇక్కడే నివాసం ఉంటున్నాడు. ఏఆర్ విభాగంలో 1995లో పోలీసు శాఖలో చేరగా అప్పటి నుంచి ఎక్కువ కాలం పాటు డిఐజి, ఎస్పీ, డిఎస్పీలకు గన్‌మన్‌గా విధులు నిర్వహించాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు తెలిపారు.

● నిమిషాల వ్యవధిలోనే విగతజీవిగా..

విధి నిర్వహణ కోసం అప్పుడే ఇంటి నుంచి బయలుదేరిన చంద్రయ్య అంతలోనే మరణించాడనే విషయాన్ని అతని భార్య, కొడుకు, కూతుర్లతో పాటు తల్లి మల్లమ్మ తట్టుకోలేక పోతున్నారు. ఇంటి వద్ద టిఫిన్ పూర్తి చేసి విధులకు వెళుతున్నట్లు చెప్పిన చంద్రయ్య బయలుదేరిన కొద్ది నిమిషాలకే ప్రాణాలు కోల్పోయాడనే వార్త అందటంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. కానిస్టేబుల్ చంద్రయ్య ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న పోలీసు కమిషనర్ సిరిసిల్ల వెళ్తూ మార్గమధ్యం నుంచి కరీంనగర్‌కు బయలుదేరి వచ్చారు.

● 26 రోజుల్లో 6 రోజులు సెలవు....

ఆరేళ్లుగా విజిలెన్స్ విభాగంలో విధులు నిర్వహించిన చంద్రయ్య ఆగస్టు 1వ తేదీ నుంచి ఆర్మ్‌డ్ రిజర్వుఫోర్స్‌కు తిరిగి వచ్చాడు. అప్పటి నుంచి పోలీసుహెడ్‌క్వార్టర్స్‌లోనే విధులు నిర్వహిస్తున్నాడు. గడిచిన 26 రోజుల్లో 6 రోజులు సెలవుపై వెళ్లగా 19 రోజులు మాత్రమే విధులు నిర్వహించాడు. ఇంతలోనే ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితులు బలమైన కారణాలు ఏమై ఉంటాయనేది తెలియటంలేదు. ఈ మధ్య కాలంలో కొంత మూడీగా ఉంటున్నాడని చంద్రయ్య స్నేహితులు చెబుతున్నారు.

● ఆధారాలు సేకరించిన క్లూస్‌టీం...

చంద్రయ్య మృతదేహం వద్ద క్లూస్‌టీం ఆధారాలను సేకరించింది. చంద్రయ్య వేలిల ముద్రలతో పాటు, ఎస్ఎల్ఆర్ తుపాకిపైన ఉన్న వేలి ముద్రలు, తూటా పేలిన సమయంలో వెలువడిన గన్‌పౌడర్ ఆనవాళ్లను సేకరించి బద్రపరిచారు. ఎస్ఎల్ఆర్(సెల్ఫ్ లోడింగ్ రైఫిల్)ను సీజ్ చేశారు. సెల్‌ఫోన్ లాక్ చేసి ఉండటంతో చివరి కాల్ ఎవరికి వెళ్లిందనేది తెలియలేదు. సెల్‌ఫోన్‌ను కూడా సీజ్ చేశారు. ఘటనాస్థలంలో సేకరించిన ఆధారాలతో పాటు తుపాకిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించనున్నారు. అనంతరం చంద్రయ్య మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చ్యూరీకి తరలించారు.

● బావుపేటలో అంత్యక్రియలు...

చంద్రయ్య స్వగ్రామం బావుపేటలో శనివారం సాయంత్రం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు గ్రామస్థులు, స్నేహితులు, పోలీసులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కరీంనగర్ ఏఆర్ ఆర్ఐ గంగాధర్, ఆర్ఎస్ఐలు చంద్రయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ప్రబలుతున్న విషజ్వరాలు

ఇద్దరు మృతి...



ఏఎన్ఎంను అడిగి తెలుసుకుంటున్న విజయరమణరావు

సుల్తానాబాద్: మండలంలోని నారాయణపూర్ అనుబంధ గ్రామమైన కొత్తపేటలో విషజ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు. గత పదిహేను రోజులుగా గ్రామంలో జ్వరాల బాధితులు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. వీరికి స్థానికంగా ఎ లాంటి వైద్యసదుపాయం అం దడం లేదు. దళిత వాడలో జ్వరాల ఉధృతి ఎక్కువగా ఉంది. గత నాలుగు రోజుల క్రి తం కల్లెపల్లి రాజమ్మ, జంగం లక్ష్మి అనే ఇద్దరు మహిళలు విషజ్వరాలతో మృతిచెందారని గ్రామస్తులు తెలిపారు. అలాగే మృతిచెందిన జంగం భూమక్క కూడా కరీంనగర్ ఆసుపత్రిలో బాధపడుతూ చికిత్స పొందుతుంది. గ్రామంలో కల్లెపల్లి లక్ష్మయ్య, కల్లెపల్లి రాజయ్యతోపాటు పది మంది జ్వరంతో బాధపడుతున్నారు. మరొకరు కూడా తీవ్ర అస్వస్థతకు గురై కరీంనగర్‌లో చికిత్స పొందుతున్నారని వారు తెలిపారు. గురువారం విషజ్వరాల ఉదంతం వెలుగు చూడగా శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు కొత్తపేటకు చేరుకుని బాధితులను పరామర్శించారు. ఈ నేపథ్యంలో శనివారం రోజే పలువురు ఏఎన్ఎంలు, డాక్టర్లు కొత్తపేటకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్సలు అందిస్తున్నారు.

మృతులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు

పదిరోజులుగా కాలనీకి చెందిన ప్రజలు విషజ్వరాలతో అస్వస్థతకు లోనై బాదపడుతున్న ఇద్దరు మహిళలు విషజ్వరాలతో మృతిచెందినా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు విమర్శించారు. కొత్తపేటలో దళిత, బీసీ కాలనీలో శనివారం ఆయన పర్యటించారు. జ్వరాల మూలంగా మృతిచెందిన కల్లెపల్లి రాజమ్మ, జంగం లక్ష్మి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. జ్వరాలతో బాధపడుతూ ఇద్దరు మహిళలు మృతిచెందారని వీరికి ప్రభుత్వం 5 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ రాములు, కిషోర్‌కుమార్, పాల్గొన్నారు.

బ్యాంక్ మేనేజర్‌నంటూ టోకరా..

ఎటీఎం నుంచి రూ. 18వేల డ్రా

మల్యాల : ' హలో నేను బ్యాంక్ మేనేజర్‌ను.. మీ ఏటీఎం కార్డు గడువు ముగుస్తుంది. కార్డు వివరాలు చెబితే పునరుద్దరిస్తాం'..అంటూ ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఫోన్ చేసి ఎంచక్కా రూ. 18వేలు డ్రా చేసుకున్నాడు. మల్యాల మండలం నూకపెల్లి వీఆర్‌వోగా పనిచేస్తున్న మొగిలయ్యకు శుక్రవారం ఓ వ్యక్తి తాను బ్యాంక్ మేనేజర్‌నంటూ ఫోన్ చేశాడు. ఏటీఎం కార్డు గడువు ముగుస్తుందని కార్డు వివరాలు చెబితే పునరుద్దరిస్తామని చెప్పాడు. దీంతో మొగిలయ్య ఏటీఎం కార్డుకు ఇరువైపులా ఉన్న నెంబర్లు చెప్పాడు. చెప్పిన కాసేపటికి ఓటీపీ వచ్చింది. పాస్‌వర్డ్ చెబుతామని వీఆర్‌వో ఫోన్ చేస్తే రిసీవ్ చేసుకోకుండా, తిరిగి తన ఫోన్ ద్వారా ఓటీపీ నెంబర్ తీసుకున్నాడు. అంతలోనే రూ. 18వేలు బ్యాంక్ ఖాతా నుంచి మూడుసార్లు విత్‌డ్రా చేసినట్లు మెసేజ్ వచ్చింది. దీంతో మొగిలయ్య నిర్ఘాంతపోయాడు. వెంటనే విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లాడు. తనకు వచ్చిన ఫోన్‌కు మళ్లీ ట్రై చేయగా అది పనిచేయకపోవడంతో మోసపోయానని గుర్తించాడు.

పోలీసులమంటూ మోసం

మత్తుమందు చల్లి బంగారుగొలుసు అపహరణ

జగిత్యాల టౌన్ : నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధురాలు వద్దకు ఓ గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చారు. తాము పోలీసులమంటూ మాటలు కలిపారు. దొంగలు బాగా ఉన్నారని, మెడలో ఉన్న బంగారుగొలుసు తీసి దాచిపెట్టుకో అంటూ చెప్పారు. ఇంతలోనే ఒక్కసారిగా వృద్ధురాలిపై మత్తులాంటి పదార్థాలను చల్లి 4తులాల బంగారుగొలుసును అపహరించారు. మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి పీసు నర్సవ్వ తన కూతురు స్వగ్రామమైన జగిత్యాల మండలంలోని మోతె గ్రామానికి వచ్చేందుకు జగిత్యాలకు చేరుకుంది. జగిత్యాల బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు ఆటోలో దిగి తన కూతురు సత్తవ్వ కోసం జంబిగద్దె వైపు వెళ్లింది. వృద్ధురాలిని అనుసరించిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి వృద్ధురాలి మెడలోంచి 4తులాల బంగారుగొలుసును అపహరించుకుపోయారు. మత్తులో నుంచి తేరుకున్న వృద్ధురాలు చోరి జరిగిన విషయం గమనించి లబోదిబోమంది. దీంతో బాధితురాలు పట్టణ పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయాన్ని వెల్లడించింది. టౌన్ సీఐ ప్రకాశ్ సీసీ కెమెరాల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

డీసీపీ వాఖ్యలపై ముగిసిన విచారణ

కరీంనగర్ లీగల్: హైకోర్టు పట్ల అనుచిత వాఖ్యలు చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై హైకోర్టు ఆదేశాలతో విచారణ చేపట్టిన జిల్లా జడ్జి పార్ధసారధి శనివారం విచారణపూర్తి చేశారు. పెద్దపల్లి డీసీపీ విజయేందర్‌రెడ్డి హైకోర్టు పట్ల అనుచిత వాఖ్యలు చేసినట్లు న్యా యవాది నాగమని, కిషన్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారించిన హైకోర్టు దీనిపై విచారణ జరిపి రెండు నెలల్లో రిపోర్టు పంపించాలని జడ్జికి ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలతో ప్రతివాది డీసీపీతో పాటు పిటిషనర్లు నాగమణి, కిషన్‌రావు, తదితరులకు గత నెల 29న హాజరు కావాలని నోటీసులు జారీచేశారు. వారు హజరుకాగా మొదటి విడత ఆ రోజు ప్రారంభించారు. నాలుగు విడతులుగా విచారణ చేపట్టిన జడ్జి పిటిషనర్ల తరుపున 5గురిని విచారించగా ప్రతివాది డీసీపీ తరపున అయిన సహ 4గురి విచారణ శనివారం పూర్తి చేశారు. డీసీపీతో పాటు మిగతా ముగ్గురి, వాంగ్మూలం స్వీకరించిన జడ్జి వారిని క్రాస్ ఎగ్జామినేషన్ పిటిషనర్లు చేయాల్సి ఉండగా పిటిషనర్ నాగమణి హజరుకాలేక పోతున్నట్లు పిటిషన్ దాఖలు చేయించినా జడ్జి విచారణ నేటితో పూర్తి చేశారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురి ఆత్మహత్య



రమేష్ మృతదేహం

కోల్‌సిటీ: గోదావరిఖని గాంధీ నగర్‌లో గురువారం రమేష్ అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రమేష్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా గాయాలు నయం కాకపోవడంతో మనస్థాపానికి గురైన రమేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిద్రమాత్రలు మింగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే రమేష్ మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొడుకు మృతిని జీర్ణించుకోలేక..

యైటింక్లయిన్‌కాలనీ: కన్న కొడుకు మృతిని జీర్ణించుకోలేక ఓవృద్ధురాలు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం రాత్రి కాలనీలో చోటుచేసుకున్నది. వెంకట్రావ్‌పల్లె కేకేనగర్‌లో నివసించే పూసాల రాజమ్మ(65) శుక్రవారం రాత్రి ఇంటివెనక పందిరికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. రాజమ్మ ఇద్దరు కుమారుల్లో చిన్న కుమారుడు తిరుపతి హైద్రాబాద్‌లో జులై 7న ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేని రాజమ్మ శుక్రవారం ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలి పెద్ద కొడుకు సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకటేశ్వర్ తెలిపారు.

ఉద్యోగం రావడం లేదని..

అంతర్గాం: అయోధ్యనగర్‌కు చెందిన ముల్కాళ్ల సంతోష్(25) రామగుండం పట్టణ బీ కాలనీ ఎన్‌టీపీసీ పంప్‌హౌస్‌లో పడి ఆత్మహత్య చేసుకున్నాడ శనివారం రామగుండం ఎస్ఐ రవీందర తెలిపారు. బీటెక్ పూర్తి చేసిన సంతోష్ ఉద్యోగం రావడం లేదని శుక్రవారం ఇంటి నుంచి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడని, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

సంక్షోభంలో గ్రానైట్ పరిశ్రమ

● తగ్గిన రూ.100 కోట్ల వ్యాపారం

(ఆంధ్రజ్యోతిప్రతినిధి, కరీంనగర్)

ఒక వైపు ఇండోచైనా సరిహద్దులో కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు, మరోవైపు నవంబర్‌లో చైనాలో జరుగనున్న బ్రిక్స్ సదస్సు, ఇంకోవైపు జీఎస్టీ పోటుతో జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఇప్పటికే నెలకు వంద కోట్ల మేరకు ఎగుమతులు తగ్గడంతో 40 క్వారీలు మూతపడిపోయాయి. మరికొన్ని క్వారీలు త్వరలో మూతపడడానికి సిద్ధంగా ఉన్నాయి. గ్రానైట్ క్వారీలే కాకుండా వీటి ఆధారంగా నడిచే పాలీషింగ్ ఫ్యాక్టరీలు కూడా సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. పాలీష్ చేసిన గ్రానైట్ టైల్స్‌పై 28 శాతం జీఎస్టీ విధించడంతో ఆ పరిశ్రమ మూతదిశగా అడుగులు వేస్తున్నది. గ్రానైట్ వ్యాపారం సంక్షోభంలో పడిపోవడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది కార్మికులు ఉపాధికోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి.

● 40 క్వారీల మూత..

40 క్వారీలు మూత పడడంతో ఇప్పటికే 3,500 మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. పరోక్షంగా మరో 6వేల మందికిపైగా ఉపాధికి దూరమయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 350 గ్రానైట్ క్వారీలుండగా ప్రధానంగా 140 క్వారీలు బాగా పనిచేస్తూ చైనాకు ఎగుమతి చేసే వారు. ప్రతి నెలా సుమారు 70వేల క్యూబిక్ మీటర్ల గ్రానైట్ రాయిని ఎగుమతి చేసి 140 కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించే వారు. ఈ వ్యాపారంపై ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం సమకూరేది. ప్రస్తుతం 40 క్వారీలు మూతపడగా మరో 30 క్వారీలు అదేబాటలో ఉండడంతో సుమారు 100 కోట్ల వ్యాపారం తగ్గిపోయింది. 20 నుంచి 30 వేల క్యూబిక్ మీటర్ల రాయి మాత్రమే ఇప్పుడు ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్నది.

● బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో..

ఎగుమతులు తగ్గిపోవడానికి ప్రధాన కారణం నవంబర్‌లో చైనాలోని షామిన్ నగరంలో జరుగనున్న బ్రిక్స్ సదస్సు. బ్రిటీష్, రష్యా, ఇండియా, చైనా, కొరియా, సౌత్‌ఆఫ్రికా దేశాలు సభ్యులుగా ఉన్న బ్రిక్స్ ఉమ్మడి ఆర్థిక ఏజెండాపై నవంబర్‌లో సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. ఆ సదస్సు కోసం చైనా ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించింది. వివిధ దేశాల నేతలు, ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యావరణ సమస్య ఎదురుకాకుండా చూసేందుకు చైనాలో ఉన్న సుమారు 30వేల గ్రానైట్ ఫ్యాక్టరీలపై ఆంక్షలు విధించారని సమాచారం. రాత్రి పూట కొన్ని గంటలు మాత్రమే యూనిట్లు పనిచేస్తుండడంతో గ్రానైట్ దిమ్మెల వినియోగం తగ్గి చైనా నుంచి కొనుగోలుదారులు జిల్లాకు రావడం లేదు. దీంతో ఇక్కడ ఎగుమతులు తగ్గాయి. మరోవైపు ఇండో చైనా సరిహద్దులో యుద్ధ మేఘాలు కమ్ముకుంటుండడం కూడా గ్రానైట్ పరిశ్రమపై ప్రభావం చూపిస్తున్నది. ఎప్పుడు యుద్ధం ప్రకటన వచ్చి ఇరుదేశాల మధ్య సంబంధాలు చిక్కుల్లో పడుతాయోనని కొనుగోలుదారులు రాకపోవడం, వచ్చినా ఎగుమతులు చేసేందుకు ఆయా సంస్థలు వెనుకంజ వేస్తుండడం కూడా వ్యాపారం తగ్గిపోవడానికి కారణమవుతున్నది. గ్రానైట్ పరిశ్రమపై ఉన్న జీఎస్‌టీని 14.5శాతం నుంచి 17శాతానికి పెంచడం కూడా కొంత మేరకు వ్యాపారం తగ్గిందని భావిస్తున్నారు.



గ్రానైట్ క్వారీ

● మూసివేత దిశగా పాలీషింగ్ యూనిట్లు..

గ్రానైట్ పరిశ్రమ ఆధారంగా జిల్లాలో గ్రానైట్ పాలీషింగ్ యూనిట్లు పెద్ద సంఖ్యలో నెల కొల్పారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 160 పాలీషింగ్ ఫ్యాక్టరీలు ప్రతి నెలా 45 నుంచి 50 కోట్ల రూపాయల వ్యాపారం చేసేవి. గ్రానైట్ క్వారీల నుంచి కొనుగోలు చేసిన దిమ్మెలను ఇక్కడే కటింగ్, పాలీషింగ్ చేసి తెలంగాణలో విక్రయించడమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేసేవి. ఒక్కో ఫ్యాక్టరీ నెలకు 5వేల చదరపు ఫీట్ల చొప్పున టైల్స్ ఉత్పత్తి చేసేవి. 80 లక్షల క్యూబిక్ ఫీట్ల టైల్స్ ఇక్కడి నుంచి ఎగుమతి అయ్యేవి. ఇతర రాష్ట్రాలకు పంపే గ్రానైట్ టైల్స్‌పై 2శాతం పన్ను, స్థానికంగా అమ్మే టైల్స్‌పై 14.5శాతం పన్ను వసూలు చేసేవారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత అన్నిటిని కలిపి 28 శాతం పన్ను విధించడం ప్రారంభించారు. దీంతో జిల్లాలో గ్రానైట్ పాలీషింగ్ ఫ్యాక్టరీల పరిస్థితి కూడా సంక్షోభంలోకి నెట్టివేసినట్లయింది. పలు ఆందోళనలు చేసి ఢిల్లీకి వెళ్లి మంత్రులను కలిసినా జీఎస్టీ తగ్గించకపోవడంతో పాలీషింగ్ ఫ్యాక్టరీ ల యజమానులు తమ ఆందోళనలను ఉధృతం చే యాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా గ్రానైట్ పాలీషింగ్ పరిశ్రమలను మూ సివేసి బంద్ పాటించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 9న హైదరా బాద్‌లో జీఎస్టీపై సమావేశం జరుగను న్నందున ఆ రోజు వరకు అక్కడకు చేరుకునేలా పాదయాత్ర నిర్వహించాలని కూడా పాలీషింగ్ యూనిట్ల యజమానులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో అటు గ్రానైట్ క్వారీలు, ఇటు గ్రానైట్ పాలీషింగ్ ఫ్యాక్టరీలు సంక్షోభంలో పడిపోవడంతో ప్రత్యక్ష, పరోక్షంగా సుమారు 30వేల మంది ఉపాధికోల్పోయే పరిస్థితులు నెలకొని ఆందోళనకు గురవుతున్నారు.

ఏఈఈ మృతిపై విచారణ



శ్రీకాంత్ మృతిపై విచారిస్తున్న పంచాయతీరాజ్ ఈఎన్‌సీ

మంచిర్యాల రూరల్: పంచాయతీ రాజ్ విభాగంలో క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ దేవి శ్రీకాంత్ మృతికి గల కారణాలపై శనివారం పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ(ఇంజనీర్ ఇన్ చీఫ్) సత్యనారాయణరెడ్డి మంచిర్యాల జిల్లా కేంద్రంలో అధికారులతో సమావేశమై విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాంత్ మృతి దురదృష్టకరమన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంబంధిత మంత్రితో మాట్లాడి బాధిత కుటుంబీకుల్లో ఒకరికి ఉద్యోగం వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మృతుడు శ్రీకాంత్ సూసైడ్ నోట్‌లో ఈఈపై ఆరోపణ చేశాడని, చట్టపరంగా విచారణ జరుగుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ఎండపెల్లి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబీకులను పరామర్శించినట్లు తెలిపారు. శ్రీకాంత్ మృతిపై శాఖ పరంగా పూర్తి విచారణ జరిపిస్తామని ఈఎన్‌సీ సత్యనారాయణరెడ్డి తెలిపారు. విచారణ ఆదిలాబాద్ ఎస్‌ఈ రమేష్ ఆధ్వర్యంలో జరుగుతుందని నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేశారని తెలిపారు. ఆ విభాగంలోని డీఈ, ఏఈలతో వివరాలు సేకరిస్తున్నామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాశిపేట లింగయ్య

కలెక్టరేట్: పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైన సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామానికి చెందిన దళితుల కుటుంబాలకు ప్రభుత్వం పది లక్షల న ష్టపరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాశిపేట లింగయ్య డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దళిత మోర్చ జిల్లా అధక్షుడు లంక శంకర్ ఆద్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళితులపై దాడులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. బొంపల్లి ఘటన, నెరేళ్ల ఘటన, మంథని మధుకర్ హత్య లాంటివి అనేకం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నేరెళ్ల ఘటనలో ఎస్పీని, ఉన్నత అధికారులను సస్పెండ్ చేయవపోవడంపై మంత్రి కేటీఆర్ హస్తం ఉందని ఆరోపించారు. దళితులపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన ఉన్నతాధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్య సభ్యులు కన్నం అంజయ్య, మీస అర్జున్‌రావు, క్యాతం వెంకటరమణ, నాయకులు పిన్నింటిరాజు, కుమ్మరి తిరుపతి, శంకర్, రాజు, కోండల్, పల్లె సదానందం, క్రాంతి, కరుణాకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య

‘శిక్షలు పడకపోవడంతో రెచ్చిపోతున్నారు’..

వెల్గటూర్: దళితులపై గతంలో జరిగిన దాడులకు కారణమైన వారికి శిక్షలు పడకపోవడంతో రెచ్చిపోతున్నారని మాజీ జడ్పీ చైర్మెన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దుయ్యబట్టారు. నేరెల్ల, మంథనితో పాటు బోనగిరి, పెద్దపెల్లి, నిజామాబాద్ జిల్లాల్లో దళితులపై దాడి చేసిన వారికి ఇప్పటికీ శిక్ష పడలేదని గుర్తుచేశారు. దళిత నియోజకవర్గం ధర్మపురికి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్, ఎంపీ బాల్క సుమన్, మాజీ ఎంపీ ప్రస్తుత రాష్ట్ర సలహాదారు వివేక్ ఉన్నత స్థానాల్లో ఉన్నా, యువ ఇంజనీర్ మృతికి కారణమైన ఈఈ రఘువీరారెడ్డిపై చర్యలు చేపట్టలేకపోతున్నారని విమర్శించారు. సోమవారంలోపు చర్యలు చేపట్టకపోతే మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం అంజయ్య మాట్లాడుతూ జాతీయ ఎస్సీఎస్టీ కమిటీ మెంబర్ రాములుకు ఫిర్యాదు చేసి శ్రీకాంత్ కుటుంబాన్ని ఆదుకొని, ఈఈపై చర్యలు చేపట్టాలని కోరనున్నట్లు తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి బూతం సారంగపాణి మాట్లాడుతూ ఈఈని సస్పెండ్ చేయాలని, శ్రీకాంత్ కుటంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈఈ రఘువీరా రెడ్డిని ఇప్పటి వరకు శిక్షించకపోవడం ప్రభుత్వ అసమర్థత అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జాడి బాల్ రెడ్డి విమర్శించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

తెరపైకి వైద్య కళాశాల..



కళాశాల కోసం దీక్ష చేస్తున్న వైద్యుడు రవిశంకర్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలంటూ కరీంనగర్‌లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షతో జగిత్యాలలో వైద్య కళాశాల అంశం తెరపైకి వచ్చింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యధిక మండలాలు కలిగిన డివిజన్‌గా జగిత్యాలకు గుర్తింపు ఉంది. ఇప్పుడు అదే జగిత్యాల 18 మండలాలు, మూడు మున్సిపాలిటీలతో జిల్లాగా ఏర్పడింది. జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వైద్య కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్ పెరుగుతోంది. ఇందుకోసం ఇప్పటికే అన్ని పార్టీల ముఖ్యులతో కలిసి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.

నియోజకవర్గ కేంద్రాల్లో సమావేశాలు

జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. ఇప్పటికే జగిత్యాలలో టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సీపీఎంతో పాటు కొందరు టీఆర్ఎస్ నాయకులను కలుపుకుని రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలను చూసుకుంటే జగిత్యాల జిల్లా భౌగోళికంగా పెద్దదిగా ఉండటంతో పాటు జనాభా కూడా దాదాపు 10 లక్షలు ఉండటంతో ఇక్కడ వైద్య కళాశాల ఏర్పాటుకు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. దీంతో వైద్య కళాశాల ఏర్పాటుకు సాధన కమిటీ ఏర్పాటు చేశారు. ముందుగా నియోజకవర్గ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని స్టీరింగ్ కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా జగిత్యాలలో మూడు రోజుల క్రితం సమావేశం ఏర్పాటు చేయగా, శనివారం ధర్మపురి నియోజకవర్గ కేంద్రాల్లో సమావేశం నిర్వహించారు. అన్ని పార్టీల ముఖ్యులతో పాటు విద్యావంతుల వేదిక, జేఏసీ నాయకులు, పట్టణ ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేసి, వారి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. సోమవారం కోరుట్లలో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే రెండవ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే మేడిపల్లి, చొప్పదండి నియోజకవర్గ పరిధిలోకి వచ్చే మల్యాల, కొడిమ్యాలలో కూడా సమావేశాలను ఏర్పాటు చేయనున్నారు. అక్కడి నుంచి వివిధ వర్గాల అభిప్రాయాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

గ్రామ పంచాయతీల్లో తీర్మానాలు

వైద్య కళాశాల ఏర్పాటు చేయాలంటూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తీర్మానాలు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే వైద్య కళాశాల కోసం సాధన కమిటీని ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు చెందినవారిని సభ్యులుగా చేర్చారు. ఇందులో జేఏసీ నాయకులు, విద్యావంతులను కూడా భాగస్వాములను చేశారు. జగిత్యాల జిల్లాలోని 334 గ్రామ పంచాయతీల్లో జగిత్యాలలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని తీర్మానాలు చేయబోతున్నారు. అలాగే జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీల్లో, మండల పరిషత్‌లో కూడా తీర్మానాలు చేయాలని నిర్ణయించారు. అయితే జగిత్యాల జిల్లా కేంద్రానికి జగిత్యాలతో పాటు మంచిర్యాల, ఆసిఫాబాద్ కుమ్రం భీం, నిర్మల్ జిల్లాల నుంచే కాకుండా నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు వైద్య చికిత్సల నిమిత్తం వస్తుంటారు. అలాగే జగిత్యాల జిల్లా కేంద్రానికి చుట్టూ 100 కి.మీ. దూరంలో ఎక్కడా వైద్య కళాశాల లేదు. వీటికి ప్రాముఖ్యత ఇస్తూ కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్ పెరుగుతుంది.

సెప్టెంబర్ రెండవ వారంలో 10 వేల మందితో విజ్ఞాపన ర్యాలీ

వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ 10 వేల మందితో శాంతియుత ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని అన్ని మండలాలతో పాటు మూడు మున్సిపాలిటీల నుంచి విద్యావంతులను, రాజకీయ ప్రతినిధులను, మేధావులను, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఇందుకు ఆహ్వానిస్తున్నారు. తెల్ల బ్యాడ్జీలు ధరించి విజ్ఞాపన ర్యాలీ పేరిట దీనిని తీసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని విమర్శించకుండా జగిత్యాల జిల్లా కేంద్రంలో శాంతియుతంగానే ర్యాలీ తీసి, ఇక్కడ కళాశాల ఏర్పాటుకు ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. రెండవ వారంలో జరుగనున్న ప్రజావాణికి పెద్ద ఎత్తున జనం తీసుకువచ్చి ప్రజల విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తెలియజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు ఎంపీ కవిత, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, జగిత్యాల, కోరుట్ల, వేములవాడ, చొప్పదండి ఎమ్మెల్యేలకు కూడా వినతి పత్రాలను అందజేయనున్నారు.

ఆరు రోజులుగా డాక్టర్ దీక్ష

జగిత్యాలలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలంటూ ఓవైపు సాధన కమిటీ సభలు, సమావేశాలు పెడుతూ అభిప్రాయ సేకరణ చేస్తుంటే.. జగిత్యాలకు చెందిన డాక్టర్ సిరికొండ రవిశంకర్ ఏకంగా దీక్ష చేపట్టాడు. ఆరు రోజులుగా జగిత్యాలలో ఆయన వైద్య దీక్ష చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

వైద్య కళాశాల ఏర్పాటు చేయాలి

అయిల్నేని సాగర్‌రావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు



జగిత్యాల వైద్య కళాశాల ఏర్పాటుకు అనువైన ప్రాంతం. చుట్టూ 100 కి.మీ. వరకు ఎక్కడ కూడా ప్రభుత్వ వైద్య కళాశాల లేదు. నియోజకవర్గాల పునర్విభజనతో ఏర్పడిన జిల్లాల్లో జగిత్యాల జిల్లా చాలా పెద్దది. దాదాపు 10 లక్షల జనాభా ఉంది. దీనికి తోడు జగిత్యాలకు మంచిర్యాల, నిర్మల్‌తో పాటు నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్‌పెల్లి ప్రాంతం నుంచి కూడా వైద్య చికిత్సలకు వస్తుంటారు.

ప్రభుత్వ హామీ మేరకు కళాశాల ఏర్పాటు చేయాలి

బండ శంకర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు



జగిత్యాలలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలి. అనేక ఏళ్లుగా ఇక్కడ ప్రజల నుంచి డిమాండ్ కూడా ఉంది. ఒక్కో జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని గతంలో ప్రభుత్వం కూడా హామీ ఇచ్చింది. వైద్య కళాశాల ఏర్పాటు వల్ల ఈ ప్రాంతవాసులకు మెరుగైన సేవలు అందుతాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేయాలి.

ఇందిరమ్మ కాలనీలో అన్నీ సమస్యలే..

కోరుట్ల: పట్టణంలోని నక్కలగుట్ట ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ప్రధానంగా మురికి కాలువలు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు కంపు భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. దోమలతో జనం సతమతమవుతున్నారు. మంచినీటి సమస్యను తీర్చడానికి ఏ ఒక్క మంచినీటి కుళాయి సైతం లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. కాలనీలో ఉన్న కేవలం నాలుగు చేతిపంపులతోనే నీటిని సేకరిస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కోరుట్ల పట్టణంలో విజయవంతమైంది. ప్రభుత్వ భూములు పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉండడం వల్ల ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వం ఇళ్లను నిర్మించింది. పట్టణంలోని నక్కల గుట్టలో సుమారు 300 ఇళ్లు ఉండగా 1200 జనాభా కలదు. ఓ చిన్నపాటి గ్రామ పంచాయతీని తలపిస్తున్నప్పటికీ అభివృద్ధికి నోచుకోవడమే లేదు. పట్టణంలోని నాల్గో వార్డులో గల నక్కల గుట్టలో సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



చేతిపంపు నీరే వారికి దిక్కు



డ్రైనేజీలు లేక రోడ్డు వెంట మురికి నీరు

మురికి కంపు.. దోమల బెడద...

ఇందిరమ్మ కాలనీల్లో ప్రధానంగా మురికి కాలువల నిర్మాణాలు జరగనే లేదు. దీంతో మురుగు మొత్తం రోడ్లపైనే ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో దోమలు అభివృద్ధి చెంది జనాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కాలనీలో మంచినీటి సమస్య మరింత తీవ్రంగా వేధిస్తోంది. కేవలం నాలుగు చేతి పంపుల ద్వారానే కాలనీ ప్రజలు నీటిని సేకరిస్తున్నారు. కాలనీకి ఇప్పటి వరకు మంచినీటి కుళాయిల ద్వారా మంచినీటి సరాఫరా జరగడమే లేదు.

పాఠశాల లేక చదువుకు దూరం

ఈ కాలనీలో సుమారు 50 మంది బడీడు చిన్నారులున్నారు. అయితే కాలనీలోనే పాఠశాల ఉండాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఏర్పాటు జరగలేదు. దీంతో పట్టణంలోని మున్సిపల్ సమీపంలో, కొత్త బస్టాండు సమీపంలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్తారు. దూర భారం కావడంతో పలువురు చిన్నారులు బడికి వెళ్లడానికి విముఖత వ్యక్తం చేస్తున్నట్లు కాలనీ ప్రజలు పేర్కొంటున్నారు.

దోమలతో ఇబ్బందులు

బోదాసు లక్ష్మణ్, కాలనీవాసి



కాలనీలో పారిశుధ్యం లోపించడంతో దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నో సార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు సమస్యలను విన్నవించినప్పటికీ పట్టించుకోవడమే లేదు. ప్రధానంగా మురికి కాలువల అభివృద్ధి జరగడమే లేదు. మంచినీటి సమస్య తీవ్రంగా వేధిస్తోంది.

నిధులు విడుదల కాలేదు...

- సంగ లింగం యాదవ్, వార్డు కౌన్సిలర్, కోరుట్ల



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి అభివృద్ధి శూణ్యం. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 13, 14వ ఆర్థిక సంఘం నిధులతోనే అంతంతమాత్రంగానే పనులు జరిగినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు రూపాయి కూడా విడుదల కాలేదు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

శివారు ప్రాంతాల అభివృద్ధికి రూ. 3 కోట్లు మంజూరు

- వాణిరెడ్డి, మున్సిపల్ కమిషనర్, కోరుట్ల



ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం శివారు ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ. 3 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు జీఓ విడులైంది. త్వరలోనే ఆ నిధులతో శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

న్యాయం కోసం కోర్టుకు వెళ్తే తప్పా?

● సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్‌రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : భూ సేకరణలో సర్వం కోల్పోతున్న రైతులు న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తుంటే.. టీఆర్ఎస్ నాయకులు తప్పు పడుతున్నారని, రాజ్యాంగంలో న్యాయ వ్యవస్థ ఒక భాగమని సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో జీవో నెం.123కి అనుగుణంగా భూ సేకరణ జరుగడం లేదని, నష్టపోయిన బాధితులు కోర్టును ఆశ్రయించడం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. భూమి కోల్పోయిన ఓ బాధితుడు తన తండ్రి లేకున్నా కొడుకుగా తన బాధ్యతతో సంతకం చేసి కోర్టులో కేసు వేస్తే కోర్టు కూడా స్వీకరించిందని అన్నారు. దానిని చిలువలుపలువలు చేసి కాంగ్రెస్ నాయకులే ప్రాజెక్టును అడ్డుకునేందుకు చనిపోయినవారి పేరిట కేసులు వేస్తున్నారని మాట్లాడటం సరికాదన్నారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు మరో పేరే కాళేశ్వరం అని, ఎక్కడా కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందోనన్న దురాలోచనతోనే తెలంగాణ ప్రభుత్వం రీ డిజైనింగ్ పేరిట పేరు మార్చారని ఆరోపించారు. వారం, పది రోజులుగా తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో పర్యావరణంపై ప్రభాభిప్రాయాన్ని సేకరిస్తున్న అధికారులు ప్రాజెక్ట్ ఆమోదం కోసమే చేపడుతున్నట్లుగా హడావిడి చేస్తున్నారని, ఇది సరి కాదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ప్యాకేజీ-6, 7, 8తో పాటు సిరిసిల్ల, వేములవాడకు నీరందించే ప్యాకేజీ-9, 10లకు కూడా టెండర్ ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు ఏజెన్సీలకు అప్పగించడం జరిగిందన్నారు. మిడ్ మానేరు భూ నిర్వాసితుల కోసం కట్టపై కుర్చీ వేసుకుని కూర్చుంటానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. రాజేశ్వర్‌రావుపేటలో పంపు హౌజ్ నిర్మాణం కోసం భూమి కోల్పోయిన వారికి ప్రభుత్వంపరంగా రూ.10 లక్షల పరిహారం అందించడంతో పాటు కాంట్రాక్టర్ అదనంగా రూ.3 లక్షలు ఇస్తున్నట్లుగా తాను పత్రికల్లో చదివానని, ఆయన ఎవరి ప్రయోజనాల కోసం ఇస్తున్నాడో గమనించాలన్నారు.

రికార్డుల జ్యోతి

- ప్రతిభ ఉన్న వారి కోసమే ఈ ప్రయత్నం
- ప్రతిభకు గుర్తింపునిచ్చేదే రికార్డు
- అవార్డులు, రివార్డులే కళాకారులకు అన్నీ...
- కూచిపూడిలో డాక్టరేట్ అందుకోవడం సంతోషం
- ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రంగా జ్యోతి





ఇంటర్వ్యూ

గోదావరిఖని: నేను కళాకారిణిగా ప్రదర్శనలిచ్చాను.. కూచిపూడి నాట్యంలో పలు ప్రదర్శనలిచ్చి అవార్డులు అందుకున్నా... రికార్డు పొందాను... అలా రికార్డు నేనొక్కదానినే కాదు... నా లాంటి వారు ఎంతోమంది ప్రతిభ కలిగిన వారున్నారు... వారందరికీ ఈ అవార్డులో చోటు దక్కాలనే నా తపన. కళాకారిణిగా కళాకారులకు తృప్తినిచ్చేది అవార్డులు, రికార్డులే. ప్రతిభ కలిగిన కళాకారులను ప్రోత్సహించాలని ముందుకెళుతున్నా. రెండేళ్ల క్రితం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థలో కో ఆర్డినేటర్‌గా మొదలైన నా ప్రయాణం ఇప్పటి వరకు 12అంశాలలో రికార్డు నమోదు చేశాం. ఇంకా రికార్డు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం అంటూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రంగ జ్యోతితో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్రశ్న: ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ కో ఆర్డినేటర్‌గా మీ ప్రయాణం ఎప్పుడు మొదలైంది. ఎలా అవకాశం వచ్చింది?

జ: రెండేళ్ల క్రితం నుంచి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో కో ఆర్డినేటర్‌గా పని చేస్తున్నాను. కరీంనగర్‌లో 600 సభ్యులతో ఒక వండర్ బుక్ రికార్డుకు కరీంనగర్ ఆర్గనైజర్ వారు నర్తకిగా ఎంపిక చేశారు. ఆ సమయంలో నేను పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో కూచిపూడిలో పీజీ కోర్సు చేరాను. నేను ఆర్గనైజర్ కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఆ సమయంలో తెలంగాణ రాష్ట్రంలో నేను ఒక్కదానిని కావడం, అర్హతలు ఉండడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కో ఆర్డినేటర్‌గా అవకాశం వచ్చింది.

ప్రశ్న: ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఎక్కడిది?

జ: లండన్‌కు చెందిన సంస్థ ఇది. ఈ సంస్థను డాక్టర్ నీలం కపూర్ స్థాపించారు. మన దేశంలో ఈ సంస్థ చీఫ్‌గా బింగి నరేందర్‌గౌడ్ వ్యవహరిస్తున్నారు.

ప్రశ్న: ఈ సంస్థకు ఏమైనా ఏజెన్సీ, బ్రాంచ్‌లు ఉన్నాయా? మీరు ఏ ఏజెన్సీ ద్వారా పని చేస్తున్నారు?

జ: సంస్థ ఒక్కటే. లండన్‌లోనే ఉంది. 170దేశాల్లో ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ ఉంది. మన దేశంలో మాత్రం సంస్థ చీఫ్ ఒక్కరే ఉంటారు. ఇక జిల్లాలకు కో ఆర్డినేటర్లు ఉంటారు.

ప్రశ్న: ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థలో ఎందుకు చేయాలనిపించింది?

జ: రవీంద్రభారతిలో గిన్నిస్ బుక్ రికార్డులో శిష్యురాలిగా, గురువుగా నాలుగుసార్లు అవకాశం పొందాను. నేను ఒక్కదానినే తీసుకోవడం కాదు ఈ ప్రాంతంలో ఎంతో కళాకారులు ఉన్నారు. వారికి కూడా ప్రోత్సాహం కావాలని, వారు కూడా రికార్డులు పొందాలని ఆలోచనతో ఈ సంస్థలో అవకాశం రాగానే అందుకున్నాను.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని కార్యక్రమాలను రికార్డు చేశారు?

జ: ఇప్పటి వరకు12 కార్యక్రమాలను రికార్డు చేశాను. మొదటి రికార్డును గోదావరిఖనికి చెందిన రాకెట్స్ డ్యాన్స్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకుడు గొరేష్ ట్యూబ్‌లైట్లు తినడంతోపాటు నాన్‌స్టాప్ భరతనాట్యం, వరంగల్‌లో ఆయుర్వేద వైద్యుడు మూడు లక్షల మందికి ఉచిత వైద్యం అందించడం, 3.7 కిలోమీటర్ల పొడవు గల జాతీయ జెండా ప్రదర్శన ఇలా ఎన్నో వండర్ రికార్డులో చోటు పొందాయి.

ప్రశ్న: రికార్డు చేయాలంటే ప్రాథమికంగా మీకు ఇవ్వాల్సిన సమాచారం ఏమిటి? ఎవరికి ఇవ్వాలి?

జ: రికార్డు చేయడానికి ఎవరైనా చేయవచ్చు. అందుకు వాళ్లు చేయాలనుకుంటున్న అంశంపై వచ్చి కలిసి సమాచారం ఇవ్వాలి. అంతకు ముందే ఎవరైనా చేసి ఉంటే విషయం చెబుతాం. దానికంటే అదనంగా బ్రేక్ చేస్తే రికార్డు చేస్తాం. ఒక నెల ముందు దరఖాస్తు చేసుకోవాలి.

ప్రశ్న: రికార్డుతో ప్రయోజనం ఏమిటి?

జ: కళాకారులకు అవార్డు, రివార్డులే గుర్తింపు. ఏ ప్రయోజనం కోసం కళ తాపత్రయపడదు. దాగిన్న కళలు, ప్రతిభను వెలికితీయడమే రికార్డు పని. దాంతో సమాజంలో గుర్తింపు. అంతే.!

ప్రశ్న: కో ఆర్డినేటర్‌గా మీ పరిధి?

జ: పరిధి ఏమి లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఎక్కడ రికార్డు అంశాలు ఉంటే సంస్థ వెళ్లమన్న ప్రాంతానికి వెళ్లి రికార్డు చేస్తాం.

ప్రశ్న: కో ఆర్డినేటర్‌గా కాకుండా ఇంకా ఏమైనా?

జ: దశాబ్దన్నరకుపైగా నాట్య కళాకారిణిగా ప్రదర్శనలు ఇవ్వడంతోపాటు కూచిపూడిలో ఎంతో మందికి శిక్షణ ఇస్తున్నాను. కూచిపూడిలో అమెరికా కాలిఫోరియా యూనివర్సిటీ అనుబంధ సంస్థ యునైటెడ్ టియో లాజికల్ యూనివర్సిటీ నుంచి భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో కూచిపూడి ప్రత్యేకతలతో డాక్టరేట్ అందుకున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి మహిళా డాక్టరేట్ పొందడం సంతోషం. ఇక వండర్ బుక్ ఆఫ్ రికార్డుతో పాటు ఇటీవలనే జూనియర్ బుక్ ఆఫ్ రికార్డు కో ఆర్డినేటర్‌గా కూడా అవకాశం వచ్చింది.

ప్రశ్న: మీ కుటుంబ నేపథ్యం?

జ: మాది రామగుండం. నాకు ఇద్దరు అక్కలు, ఒక అన్న. నాన్న చిన్నతనంలో చనిపోయారు. అలా ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాం. భర్త మార్కెటింగ్ చేస్తారు. నాకు ఒక బాబు. కూచిపూడి, భరతనాట్యంలో శిక్షణ ఇస్తున్నాను.





జగిత్యాల అర్బన్: భవిష్యత్‌లో కుటుం బానికి ఆర్థికంగా అండగా ఉండేందుకు బీమా పాలసీలు తీసుకుంటుంటారు. క్లెయిమ్‌ల సందర్భంలో కొన్ని తిరస్కరణకు గురవుతుంటాయి. బీమా కంపెనీలు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను తిరస్కరించేందుకు చట్టబద్ధమైన కారణాలు ఉంటాయి. బీమా చేసిన వారు క్లెయిమ్‌లు తిరస్కరణకు గురికాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఫారంలో పూర్తి వివరాలు నింపాలి...

చాలా మంది పాలసీదారులు తమ పాలసీ దరఖాస్తును సొంతంగా నింపకుండా బీమా ఏజెంట్లకే వదిలేస్తుంటారు. ఇలా చేయడం సరికాదు. దరఖాస్తులో పూర్తి వివరాలు ఇవ్వకపోతే క్లెయిమ్‌ల సందర్భంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

సమాచారం దాచి పెట్టవద్దు..


పాలసీ దరఖాస్తులో పొందుపరిచే ప్రతి సమాచారం కీలకమే. దీని ఆధారంగానే బీమా కంపెనీలు ప్రీమియం నిర్ణయిస్తుంటాయి. మీ వయస్సు, వృత్తి, ధూమపానం, మద్యపాన సేవన అలవాట్లు, అప్పటికే ఉన్న రుగ్మతలు, కుటుంబ ఆరోగ్య సమస్యలు, ఇతరత్ర పాలసీ సమాచారం మొదలైనవన్నీ కూడా పొందుపర్చాలి. లేదంటే క్లెయిమ్ రిజెక్ట్ కావడానికి కూడా ఇవి కారణంగా మారవచ్చు.

పాలసీ రెన్యూవల్...

యాక్టివ్‌గా ఉన్న పాలసీ క్లెయిమ్‌లను మాత్రమే బీమా సంస్థలు చెల్లిస్తాయి. అంతేకాదు ప్రీమియం గడువులోగా చెల్లించాలి. లేదం టే పాలసీ లాప్స్ అయిపోయిందన్న కారణాలతో క్లెయిమ్‌లు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుంది.

నామినీ వివరాలు అప్‌డేట్‌గా ఉండాలి..

సాధారణంగా పెళ్లికి ముందు ఉండే పాలసీల్లో తల్లిదండ్రులనే నామినీలుగా పేర్కొంటారు. అయితే పెళ్లి జరిగిన తర్వాత జీవిత భాగస్వామి పేరును కూడా చేర్చడం ఉత్తమం. ఇలా చేయడం వల్ల భవిష్యత్‌లో జరిగే చెల్లింపుల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు.



మీ కోసం

క్లెయిమ్‌లు ఫైల్ చేయడంలో జాప్యం వద్దు...

క్లెయిమ్‌లను ఫైల్ చేయడంలో ఏమాత్రం జాప్యం చేయకూడదు. ఇది పలు సందేహాలకు దారి తీస్తుంది. సాదారనంగా బీమా కంపెనీలు క్లెయిమ్ విషయంలో సహాయం చేసేందుకు ఒక అధికారిని నియమిస్తాయి. పాలసీదారు తాను తీసుకున్న పాలసీ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఏజెంట్ కాంటాక్ట్ నెంబర్, బీమా సంస్థ గురించి, క్లెయిమ్‌కు అవసరమైన అన్ని రకాల పత్రాలు, పూర్తి సమాచారాన్ని నామినీలకు తెలియజేయడం ఉత్తమం.



బీమా పాలసీ తీసుకుంటున్నారా..!



- చిన్న చిన్న తప్పులతో క్లెయిమ్‌ల తిరస్కరణ
- జాగ్రత్తలు తీసుకుంటే మేలంటున్న నిపుణులు

బీమా పాలసీలపై అవగాహన పెంచుకోవాలి...

ఏవీఎల్ఎన్ చారి, ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, జగిత్యాల.



బీమా పాలసీలను తీసుకునేటప్పుడు ప్రతి ఒక్కరు వాటిపై అవగాహన పెంచుకోవాలి. తీసుకునే పాలసీ గురించి ముందుగానే తెలుసుకోవాలి. పాలసీ వివరాలను తప్పని సరిగా నామినీకి తెలియజేయాలి. పాలసీని పూర్తిగా అర్థం చేసుకుని తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మార్చుకోవచ్చు.



పల్లెల్లో మొదలైన 'పంచాయితీ'

- ముగిసిస సర్పంచ్‌ల నాలుగేళ్ల పాలన
- ఉపసర్పంచ్ స్థానాలకు అవిశ్వాస బెడద
- పల్లెల్లో జోరందుకున్న రాజకీయాలు
- రాబోయే ఎన్నికల్లో చక్రం తిప్పేందుకు వ్యూహం

వేములవాడ టౌన్ : గ్రామీణ ప్రాంతంలో రాజకీయాలు జోరందుకున్నాయి. సర్పంచ్‌ల పదవీ కాలం నాలుగు సంవత్సరాలు పూర్తికావడంతో పంచాయతీల్లో అవిశ్వాస తీర్మానాలు పెట్టేందుకు రాజ్యాంగబద్ధ హక్కు లభించింది. అయితే ప్రజల ద్వారా నేరుగా ఎన్నికైన సర్పంచ్‌లపై అవిశ్వాసం పెట్టే వీలులేదు. కానీ వార్డు సభ్యుల ద్వారా ఎన్నికైన ఉపసర్పంచ్‌పై మాత్రం అవిశ్వాసం పెట్టే అవకాశం వార్డు సభ్యులకు దక్కుతోంది. దీంతో ఇన్నాళ్లు ఏ లొల్లి లేకుండా ఉన్న పల్లెల్లో అవిశ్వాస తీర్మానాలు జోరందుకున్నాయి.

తాజాగా వేములవాడ మండలం నాంపెల్లి గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ దండుగుల నాంపెల్లిపై వార్డు సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టారు. దీంతో నాంపెల్లి రాజకీయాలు రసవత్తరంగా మారాయి. వేములవాడ మండలంలో 28 గ్రామపంచాయతీలు వున్నాయి. 28 గ్రామ పంచాయతీలకుగాను సర్పంచ్, ఉపసర్పంచ్‌ల పాలకవర్గం కొనసాగుతున్నాయి. గతంలో రెండున్నరేళ్లు పూర్తి చేసుకుంటేనే అవిశ్వాస తీర్మానం పెట్టేవారు. కానీ 2004లో నాలుగు సంవత్సరాల వరకు అవిశ్వాసం పెట్టారాదు అనే నిబంధనలు తీసుకువచ్చారు. గ్రామ పంచాయతీల్లో చీటికి మాటికి అవిశ్వాసం పెడితే అభివృద్ధి గాడితప్పుతుందన్న ఆలోచనతో దాన్ని కాస్త నాలుగేళ్లకు పొడిగించారు. నాలుగేళ్లు పూర్తిఅయిన తర్వాతే అవిశ్వాసం పెట్టేలా కొత్త చట్టం ప్రవేశపెట్టారు.

అవిశ్వాసం పెట్టే తీరు...

ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం తీర్మానం తీసుకొచ్చేందుకు మెజార్టీ వార్డు సభ్యుల తీర్మానం అవసరం. ఉదాహరణకు ఒక గ్రామపంచాయతీలో 15 మంది వార్డు సభ్యులు ఉంటే 8 మంది ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అనుకూలంగా తీర్మానం చేయాలి, ఉపపర్పంచ్‌పై ఎందుకు అవిశ్వాసం పెడుతున్నారో ఒక లేఖలో పేర్కొంటూ మెజార్టీ వార్డు సభ్యులు సంతకం చేసి ఆర్డీవోకు సమర్పించాలి. ఆర్డీవో సదరు వార్డు సభ్యులు చేసిన సంతకాలు నిజమో కాదో అనే దానిపై విచారణ జరిపిస్తారు.

ఈ నివేదిక ఆధారంగా పంచాయతీ అధికారులకు సమాచారం అందిస్తారు. సంబంధిత పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా అవిశ్వాస తీర్మానాన్ని పర్యవేక్షిస్తారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం ఏర్పాటు తర్వాత మెజార్టీ సభ్యులు సమావేశంలో పాల్గొంటేనే కొనసాగుతుంది. సమావేశంలో పాల్గొన్న సభ్యుల్లో మెజార్టీ సభ్యులు అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేస్తే ఉపసర్పంచ్‌పై వేటు పడుతుంది. ఒకవేళ ఎవరైన సభ్యులు మనసు మార్చుకొని అవిశ్వాసానికి వ్యతిరే కంగా ఓటు వేస్తే అవిశ్వాసం వీగిపోయినట్లుగా ప్రకటించి సదరు వ్యక్తినే ఉపసర్పంచ్‌గా కొనసాగిస్తారు. ఈ తతాంగం అంతా వార్డు సభ్యులు ఆర్డీవోకు అవిశ్వాస తీర్మానం పత్రాలు అందించిన నెలరోజుల్లోనే పూర్తి చేసే అవకాశం ఉంటుంది.

పత్తి పూత దశ నుంచి
మెళకువలు పాటించాలి



కృషి

హుజూరాబాద్: ప్రస్తుతం పత్తి పూత దశనుంచి పిందె కాయ దశలో ఉంది. గత వారంలో కురిసిన వర్షాలకు ప్రత్యేకంగా బరువైన నల్ల రేగడి నేలల్లో పత్తి మొక్కలు వడలినట్లు గుంపులు గుంపులుగా చనిపోతున్నాయని హుజూరాబాద్ ఏడీఏ దామోదర్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం పత్తి చేలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన తెలిపారు. అధిక తేమ వల్ల మొకకలు చనిపోతున్నాయి. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే సూచన ఉంది. ఈ పరిస్థితుల్లో చేలలో నీళ్లు ఆగకుండా చూసుకోవాలి. మొక్కలు త్వరగా కోలుకోవడానికి వీలుగా 19:19:19 లేదా 13:0:45 లేదా 25:25:0 ఏదో ఒకదానిని కిలో, ప్రాపికోనజోన్ 200 మిల్లీ లీటర్లకు కలిపి ఎకరాకు పిచికారి చేయాలి. వారం తర్వాత కార్బెండిజం+మ్యాంకోజెబ్ 500గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలి. పత్తిలో ఇప్పుడున్న పదునును ఆసరాగా చేసుకొని 35 కిలోలకు యూరియా, 20 కిలోల పొటాష్ ఎరువును ఎకరాకు పై పాటుగా వేయాలి.

● రసం పీల్చే పురుగులు..

- **పచ్చదోమ:** పత్తిలో అక్కడక్కడ పచ్చదోమ ఆశించి ఆకుల నుంచి రసాన్ని పీల్చడం వల్ల ఆకుల అంచుల వెంబడి ఎర్రబడి డొప్పలాగా తయారవుతాయి. నివారణకు పిప్రోనిల్ 400 మిల్లీలీటర్లు (రీజెంట్) లేదా ప్లోనికామిడ్ 200 గ్రాములు ఎ కరాకు లేదా ఫ్లూ పై రాడిప్యూరోన్ శివాంటో 300 మిల్లీలీటర్లు ఎక రాకు పిచికారి చేయాలి.
- **పేను బంక:** పత్తిలో అక్కడక్కడ పేను బంక పురుగు ఆశించి నష్టపరుస్తుంది. నివారణకు ఎసిఫేట్ 300 గ్రాములు లేదా థమోవిధాక్సామ్ 50 గ్రాములు ఎకరాకు లేదా ఎసిటామిపైడ్ 50 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలి.
- **తామర పురుగులు:** చిన్నపురుగు ఆకులు అడుగు భాగం నుంచి రసాన్ని పీల్చడం వల్ల, ఆకులపై రాగిరంగు గీతలు మెరుస్తూ కనిపిస్తాయి. నివారణకు పిప్రోనిల్ 400 మిల్లీ లీటర్లు ఎకరాకు పిచికారి చేయాలి.పత్తిలో పెనుబంక, పచ్చదోమ, తెల్లదోమ ఒకే సారి కనిపిస్తే ఫ్లూపైరాడిప్యూరోన్ 300 మిల్లీలీటర్లు(శివాంటోప్రైమ్) లేదా ట్రాన్స్‌ఫామ్ సల్ఫాక్జాఫ్లోర్ 200 మిల్లీలీటర్లు ఎకరాకు పిచారి చేయాలి.. రసం పీల్చే పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే అధిక తేమ ఉన్న పత్తిలో గూడరాలుతుంది. కాబట్టి పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు ప్లానిలోఫిక్స్ 4.5 మిల్లీలీటర్లు 10లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **వరి:** కాండం తొలుచు పురుగు నివారణకు నాటి 20 రోజులైన పొలంలో 39 గుళికలు కార్బోఫ్యూరాన్ 10 కిలోలు ఎకరాకు లేదా నాటి 25 రోజులు దాటిన వరిలో కార్బాప్‌హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు పిచికారి చేయాలి..



రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wrist-watch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో గెలవలేని దాన్ని, చిరునవ్వుతో గెలవగలం.

- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!




● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
